TIMES OF VARTHA (11-05-24)f_times of varha main (13-2).qxd 5/11/2024 6:11 AM Page 1

టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : గూడూరు జనార్ధన్ రెడ్డి

తెలంగాణ | శనివారం, 11- మే - 2024 | సంపుటి : 16 | సంచిక : 301 | పేజీలు 09 | వెల : 6/-

తెలంగాణలో..

కాంగ్రెస్ బలంగా ఉంది

- రేవంత్ సర్కార్‌ను టచ్ చేసే శక్తి ఎవ్వరికీ లేదు
- 30 లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తాం
- నల్లధనం ప్రయోజనాలు మోడీ మిత్రులకే
- మోడీకి 'ఎం' అనే అక్షరం అంటే భయం

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

కాంగ్రెస్ అంటే బిజెపి నేతలకు భయం పట్టుకుందని అందుకే తమపై పదేపదే ఆరోపణలు చేస్తున్నారని ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అన్నారు. కాం గ్రెస్ తమకు పోటీయే కాదంటూనే బిజెపి పదేపదే విమర్శిస్తోందని ఆయన దుయ్యబట్టారు. కాంగ్రెస్ నేతలు టెంపోల్లో డబ్బులు తీసుకెళ్తున్నారని ప్రధాని స్థాయి వ్యక్తి అనడం సిగ్గుచేటని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం నాడు తాజ్ కృష్ణ హోటల్లో నిర్వహించిన మీడి యా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏదైతే చెబుతామో అది కచ్చితంగా చేసి చూపిస్తామని, అందుకే ఇచ్చిన హామీల మేరకు పథకాలు అమలు చేశామని ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తెలిపారు.

తెలంగాణలో కాంగ్రెస్ బలంగా ఉంది : రేవంత్ సర్కార్‌ను టచ్ చేసే శక్తి ఎవ్వరికీ లేదని ఖర్గే అన్నారు. నెల రోజుల్లో తెలంగాణలో కాం గ్రెస్ ప్రభుత్వం కూలిపోబోతుందని బిజెపి నేత లు చేస్తున్న వ్యాఖ్యలపై మల్లికార్జు ఖర్గే తీవ్రంగా స్పందించారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభు త్వం బలంగా ఉందని, ఐదేళ్ల పాటు తమ పార్టీ యే అ ధికారంలో ఉంటుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. నిరాశలో ఉన్నవారే ప్రభుత్వం కూలిపోతుందని ప్రచారం చేస్తున్నారని ఆయన దు య్యబట్టారు. తెలంగాణలో రైతుబంధు ని ధులు రైతుల ఖాతాల్లో వేశామనిన తెలిపారు. రాష్ట్రంలో ఐదు గ్యారంటీలు అమలు చేశామన్నారు. మరో గ్యారంటీకి

మిగతా 9లో..

ఇద్దరిదీ లూటీ రాజ్

- తెలంగాణ అభివృద్ధికి లక్షల కోట్లు ఇచ్చినా దుర్వినియోగం చేశారు
- ప్రధానమంత్రి నరేంద్ర మోడీ

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

కేంద్ర ప్రభుత్వం గత పదేళ్ల నుంచి అందిస్తున్న నిధులను గత బిఆర్ ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు ఎటిఎంలా వాడుకున్నాయని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆరోపించారు. తెలంగాణ అభివృద్ధికి, ప్రాజెక్టుల కోసం లక్షల కోట్ల నిధులు ఇస్తే సద్వినియోగం చేసుకోలేదని, వాటిని ఏటిఎంలా వాడుకుని అవినీతికి పాల్పడ్డారని విమర్శించారు. తెలంగాణకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఏమిచ్చింది గాడిద గుడ్డు అంటూ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ప్రచారాన్ని మోడీ తిప్పికొట్టారు. తెలంగాణకు నాలుగు వందే భారత్ రైళ్లు, బీబీనగర్ ఎయిమ్స్, గిరిజన యూనివర్శిటీ, ఫెర్టిలైజర్స్ పరిశ్రమ, పసుపు బోర్డు మరెన్నో కేంద్రం కేటాయించిందని గుర్తు చేశారు. పార్లమెంటు ఎన్నికల ఫలితాలు వెలువడే జూన్ 4న భారత దేశం గెలుస్తుందని, జూన్ 4 తర్వాత భారత విరోధులు పారిపోక తప్పదని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పేర్కొన్నారు. బీజపీని గెలిపించాలని 140 కోట్ల మంది ప్రజలు సంకల్పం తీసుకున్నారని ఆయన స్పష్టం చేశారు. 2012లో దిల్‌షుక్‌నగర్‌లో బాంబు పేలుళ్లు జరిగాయని గుర్తు చేస్తూ ఇప్పుడు జరుగుతున్నాయా..? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పాలనలో ఎక్కడికి వెళ్లాలన్నా భయపడాల్సిన పరిస్థితి ఉండేదని, గత పదేళ్ల కాలంలో అలాంటి పరిస్థితిని చూశారా? అని మోడీ ప్రశ్నించారు. ఢిల్లీలో బలమైన ప్రభు ఉండడం వల్లే పేలుళ్లు ఆగాయని అన్నారు. ఢిల్లీలో బలమైన ప్రభుత్వం ఉండడం కొందరికి ఇష్టం లేదని అన్నారు. పార్లమెంటు ఎన్నికల ప్రచా ర ఘట్టంలో భాగంగా హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో హైదరాబాద్, సికింద్రాబాద్, చేవెళ్ల, మల్కాజ్‌గిరి పార్లమెంటు నియోజకవర్గాల అభ్యర్థులతో కలిసి శుక్రవారం నిర్వహించిన భారీ బహిరంగ సభలో ప్రధాని మోడీ పాల్గొని ప్రసంగించారు. కాంగ్రెస్, బిఆర్ఎస్, ఎంఐఎం పార్టీలపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. దేశంలో కాంగ్రెస్ మళ్లీ గెలిస్తే ఉగ్రవాదం విస్తరించి పేలుళ్లు ప్రారంభమవుతాయని

మిగతా 9లో..

కేజ్రీవాల్‌కు బెయిల్

- షరతులతో సుప్రీం మంజూరు
- తీహార్ జైలు నుంచి విడుదలైన ఆప్ అధినేత
- అభివాదం చేసిన ఢిల్లీ సీఎం

ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్‌కు ఊరట లభించింది. సార్వత్రిక ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ తరపున ప్రచారం చేసేందుకు వీలు కల్పిస్తూ కేజ్రీవాల్‌కు అత్యున్నత న్యాయస్థానం మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. జూన్ 1 వరకు ఈ బెయిల్ ఇస్తూ సుప్రీంకోర్టు తీర్పునిచ్చింది. జూన్ 2న తిరిగి లొంగిపోవాలని కేజ్రీవాల్‌ను ఆదేశించింది. కేజ్రీవాల్ బెయిల్ పిటిషన్‌పై శుక్రవారం సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ దీపాంకర్ దత్తాలతో కూడిన ధర్మాసనం తీర్పు ఇచ్చింది. కేజ్రీవాల్‌కు మధ్యంతర ఉపశమనం మంజూరు చేయడంపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) తరపున కోర్టుకు హాజరైన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా, అదనపు సొలిసిటర్ జనరల్ ఎస్‌వి రాజు వ్యతిరేకించారు. ఖలిస్తానీ కార్యకలాపాలపై జాతీయ భద్రతా చట్టం కింద నిర్బంధించబడిన అమృత్‌పాల్‌సింగ్ కూడా ఎన్నికల్లో పోటీ చేసేందుకు బెయిల్ కోసం కోర్టును ఆశ్రయించారని సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా పేర్కొన్నారు. ఎన్నికల నేపథ్యం లో కేజ్రీవాల్‌కు బెయిల్ మంజూరు తీవ్ర ప్రభావం చూపుతుందని తెలిపారు. దీనికి స్పందించిన జస్టిస్ ఖన్నా "అది (.అమృత్ పాల్ సింగ్ కేసు) భిన్నమైనది" అని అన్నారు. అభ్యర్థి కానప్పుడు ప్రచారానికి ఒక వ్యక్తిని విడుదల చేసినందుకు ఎటువంటి పూర్వా పరాలు లేవని ఎస్‌జీ అన్నారు. దీనిపై జస్టిస్ ఖన్నా "మేము జూన్ 1 వరకు ఆయనకు మధ్యంతర ఉపశమనం ఇస్తూ ఆర్డర్‌ను పాస్ చేస్తున్నాం. సాయంత్రంలోగా ఆర్డర్‌ను అప్‌లోడ్ చేస్తాం" అని అన్నారు. ఈడీ అరెస్టును సవాల్ చేస్తూ కేజ్రీవాల్ దాఖలు చేసిన పిటిషన్‌పై తుది వాదనలు వచ్చే వారంలో ముగిసే ప్రయత్నం చేస్తావ ని జస్టిస్ ఖన్నా పేర్కొన్నారు.అయితే, లిక్కర్ కేసు గురించి ఎన్నికల ప్రచారంలో కేజ్రీవాల్ మాట్లాడొద్దని ఈడీ తరపు న్యాయవాది కోర్టును కోరారు. దీనికి స్పందించిన ధర్మాసనం.. మీరు కూడా అంతకంటే గట్టిగా కౌంటర్ ఇవ్వాలని సూచించింది. 21 రోజులు కేజ్రీవాల్ జైల్లో ఉన్నా బయట ఉన్నా పెద్ద తేడా ఉండదని పేర్కొన్నారు. కాగా, కేజ్రీవా ల్‌కు జూన్ 4 వరకు బెయిల్ మంజూరు చేయాలని ఆయన తరపు న్యాయవాది కోరగా.. ఆ అభ్యర్థనను సుప్రీంకోర్టు తిరస్కరించింది. జూన్ 2న తిరిగి లొంగిపోవాల్సిందేనని స్పష్టం చేసింది. కాగా కేజ్రీవాల్‌కు మధ్యంతర బెయిల్ మంజూరు చేయడాన్ని వ్యతిరేకిస్తూ ఈడీ గురువారం సుప్రీంకోర్టులో అఫిడవిట్ దాఖలు చేసింది. శు క్రవారం సాయంత్రం తీహార్ జైలు నుంచి కేజ్రీవాల్ విడదలయ్యాక.. అక్కడి వచ్చిన పార్టీ శ్రేణులు,నాయకులకు అభివాదం చేశారు.

కారు షెడ్‌కి పోలే.. తూకానికి పోయింది

- అందుకే కేసీఆర్ బస్సుయాత్ర చేసిండు
- హైదరాబాద్‌లో మతకల్లోలాలకు బీజేపీ యత్నం
- జేపీ దర్గా సాక్షిగా రూ.2 లక్షల రుణమాఫీ చేసి తీరుతాం..
- పెండింగ్ ప్రాజెక్టులన్నీ పూర్తి చేస్తాం : మక్తల్, షాద్‌నగర్, గోషామహల్ సభల్లో సీఎం రేవంత్

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

'బీజేపీ మళ్లీ గెలిస్తే రిజర్వేషన్‌లు ఉండవు. మరో వందేండ్లు వెనక్కు పోతాం. దేశంలో పెట్టుబడులు రావు.. అభివృద్ధి ఉండదు. హైదరాబాద్‌కు వచ్చే పెట్టుబడులు గుజరాత్‌కు తరలించుకుపోవాలనే కుట్ర జరుగుతుంది. కుల, మతాల మధ్య చిచ్చు పెట్టడమే వారి పని. బీజేపీ, బీఆర్ఎస్ రెండూ ఒకటే' అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. షెడ్డుకు పోయిన కారు ఇక తిరిగి రాదని వ్యాఖ్యానించారు. శుక్రవారం మహబూబ్‌నగర్ పార్లమెంట్ పరిధిలోని మక్తల్, షాద్‌నగర్, హైదరాబాద్‌లోని గోషామహల్ ప్రాంతాల్లో జరిగిన సభల్లో రేవంత్‌రెడ్డి మాట్లాడారు. మహబూబ్‌నగర్‌లో అరుణమ్మ గెలిస్తే మళ్లీ మాఫియా రాజ్యం వస్తుందని, ఇసుక దోపిడీ యథేచ్ఛగా జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. మహబూబ్‌నగర్ ప్రాంతం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే వంశీచందర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించా లని మక్తల్ సభలో పిలుపునిచ్చారు. గత ఎన్నికలకు ఇప్పటి ఎన్నికలకు చాలా తేడా ఉందన్నారు. తెలంగాణ నుంచి అధిక సంఖ్యలో ఎంపీలను గెలిపించుకుని రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, మాజీ ఎంపీ జితేందర్‌రెడ్డి, జలంధర్‌రెడ్డి, బాలకిష్టారెడ్డి తదితరులు పాల్గొన్నారు.రాష్ట్రంలో పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేసుకోవాలంటే ఇండియా కూటమి కేంద్రం లో అధికారంలోకి రావాలని షాద్‌నగర్ సభలో రేవంత్‌రెడ్డి అన్నారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన రోడ్ షోలో సీఎం మాట్లాడుతూ.. మోడీ పాలమూరు జిల్లాకు వచ్చి.. వారు ఏమి చేశారో చెప్పకుండా డీకే.అరుణను గెలిపించాలని కోరడం విచిత్రంగా ఉ ందన్నారు. అరుణను గెలిపిస్తే బంగ్లాకే పరిమితం అవుతారని, వంశీ చందర్‌రెడ్డిని ఢిల్లీకి పంపిస్తే మనకోసం సైనికుల్లా పోరాడి మన

ప్రాంత అభివృద్ధికి పాటుపడతాడని అన్నారు. బీజేపీ హైదరాబాద్‌లో మత కల్లోలాలు సృష్టించి శాంతి భద్రతలను భగం చేసే కుట్రలు పన్నుతోందని ఆరోపించారు. బీజేపీ కుట్రలను తిప్పి కొట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. జేపీ దర్గా సాక్షిగా.. షాద్‌నగర్ నియోజకవర్గ ప్రజల సాక్షిగా ఆగస్టు 15వ తేదీ లోపు రెండు లక్షల రైతు రుణమాఫీ చేసి తీరుతామని పునరుద్ఘాటించారు. కేసీఆర్ కారు షెడ్డుకుపోయిందని భ్రమలో ఉన్నారని, నిజానికి కారు తూకానికే పోయిందని ఎద్దేవా చేశారు.

మిగతా 9లో..

కాంగ్రెస్ బకాయిలు ఇవ్వదు..

పనీ కల్పించదు

- స్కీములు ఎత్తేసిన మొదటి ప్రధాని మోడీయే..
- గోదావరి నీళ్లు ఎత్తుకుపోయేందుకు కుట్ర
- మేము ఆర్డర్లు ఇచ్చినన్నాళ్లూ చేనేతలకు పని
- సిరిసిల్లలో రోడ్‌షో, కార్నర్ మీటింగ్‌లో మాజీ సీఎం కేసీఆర్

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

'బీజేపీ ఎజెండాలో పేదలు లేరు.. పెద్దపెద్ద గద్దలే ఉ న్నాయి. పదేండ్ల పాలనలో పేదల కోసం ఏ ఒక్క పనీ చేయని మోడీ అంబానీ, అదానీల కోసమే పని చేశారు.. చేనేతలపై జీఎస్టీ వేసి, వారి సంక్షేమా న్ని, స్కీములను ఎత్తేసిన మొట్టమొదటి ప్రధాని నరేంద్ర మోడీయే. ఇక్కడి గోదావరి నీళ్లు ఎత్తుకుపోయే కుట్రకు తెరలేపిండు. ఇప్పటికే గోదావరి జలాలు లేక పక్కనే ఉన్న సజీవ జలధార మానేరు ఎండిపోయింది. మరోవైపు అడ్డగోలు హామీలిచ్చి రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఫ్రీ బస్సు తప్ప ఏమీ అమలు చేయలేదు. చేనేతలకు పని కల్పించడం లేదు' అని మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అన్నారు. బీఆర్ఎస్ కరీంనగర్ అభ్యర్థి బోయినపల్లి వినోద్‌కుమార్ ఎన్నికల ప్రచారంలో భాగంగా సిరిసిల్ల జిల్లా కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన రోడ్‌షో, కార్నర్ మీటింగ్‌లో కేసీఆర్ ప్రసంగించారు. అనంతరం సిద్దిపేటలో జరిగిన సభతో కేసీఆర్ బస్సు యాత్ర ముగిసింది. లోక్‌సభ ఎన్నికల్లో మూడు పార్టీలు రంగంలో

మిగతా 9లో..

కవితకు మళ్లీ నిరాశే..!

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో అరెస్టై, ప్రస్తుతం తీహార్ జైల్లో ఉన్న బిఆర్ఎస్ ఎంఎల్‌సి కల్వకుంట్ల కవితకు ఎన్నిసార్లు ప్రయత్నించినా బెయిల్ మంజూరు కావడం లేదు. ఇప్పటికే పలుమార్లు బెయిల్ రిజెక్ట్ అవ్వగా, ఈసారి బెయిల్ కోసం ఢిల్లీ హైకోర్టును కవిత ఆశ్రయిం చారు. ఈ మేరకు 1149 పేజీలతో బెయిల్ పిటిషన్‌ను దాఖలు చేశారు. మే 6వ తేదీన ఇడి, సిబిఐ కేసుల్లో బెయిల్ కోరుతూ ఆమె దాఖలు చేసిన పిటిషన్లను రౌస్ ఎవెన్యూ కోర్టు డిస్మిస్ చేసింది. దానిని సవాల్ చేస్తూ ఢిల్లీ హైకోర్టును కవిత ఆశ్రయించింది. కవిత బెయిల్ పిటిషన్‌పై వాదనలకు సమయం కావాలని ఇడి కోరింది. ఇడి సమయం కోరడంతో తదుపరి విచారణను మే 24కు వాయిదా వేసింది. మరోసారి కవితకు నిరాశ తప్పలేదు. మే 24న ఇడి వాదనల విన్న అనంతరం ఢిల్లీ హై కోర్టు తీర్పునిచ్చే అవకాశాలు న్నాయి. ఢిల్లీ మద్యం పాలసీ కుంభకోణం కేసులో కవితను మార్చి 15న ఇడి అరెస్ట్ చేసి, కోర్టు అనుమతితో విచారించింది. ఆ తర్వాత ఏప్రిల్ 11న సిబిఐ అరెస్ట్ చేసింది. ఆప్ పార్టీతో జరిగిన లావాదేవీలు, లిక్కర్ పాలసీలో అవకత వకలపై ప్రశ్నించగా కవిత ఏవీ

మిగతా 9లో..

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శనివారం, 11-05-2024

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జీవన్ రెడ్డిని గెలిపించాలి..

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బీజేపీ, బీఆర్ఎస్ లను ఓడగొట్టి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని సిపిఐ ఎం పార్టీ నాయకులు పిలుపునిచ్చారు. శుక్రవారం బోధన్ మండలంలోని ఎరాజ్ పల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులతో సీపీఐ ఎం పార్టీ నాయకులు గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామ చెరువు దగ్గర పని చేస్తున్న ఉపాధి హామీ కూలీల వద్దకెళ్ళి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని ప్రచారం చేశారు. ఈ సందర్భంగా సిపిఐ ఎం పార్టీ బోధన్ అసెంబ్లీ నియోజకవర్గ కార్యదర్శి ఏషాల గంగాధర్, మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సంజీవరెడ్డి మాట్లాడుతూ గత పదేళ్లుగా కేంద్రంలో ఉన్న బిజెపి, రాష్ట్రంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ ప్రజా సమస్యలను పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. ప్రజా సమస్యలు పరిష్కరించడంలో విఫలమైనందుకు రాష్ట్ర ఎన్నికలలో టిఆర్ఎస్ కు ప్రజలు బుద్ధి చెప్పారని గుర్తు చేశారు. రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో కేంద్రంలో ఉన్న బిజెపికి బుద్ధి చెప్పి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జీవన్ రెడ్డికి ఓటు వేసి అత్యధిక మెజారిటీ అందించాలని కోరారు. బిజెపి,బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు తాము ఇచ్చిన హామీలను అమలు చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి ఇప్పటి వరకు ఇవ్వలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ ఇంటికో ఉద్యోగమని ఇవ్వలేదన్నారు. దేశవ్యాప్తంగా ఇండియా కూటమిలో భాగస్వామ్యం అయిన కాంగ్రెస్, వామపక్ష, ఇతర పార్టీలను ప్రజలు గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎం పార్టీ బోధన్ ఏరియా కమిటీ సభ్యులు బాలయ్య కుప్పిరియాల, ఆసరి లింగం, దర్జీ శ్రీనివాస్, న్యాయవాది గంగారెడ్డి, సాయరెడ్డి, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

ధర్మపురి అరవింద్‌కు సంపూర్ణ మద్దతు

ప్రకటించిన మున్నూరుకాపు సంఘం తెలంగాణ బీసీ బిడ్డను రెండు లక్షల మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి

మున్నూరు కాపు యువత రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజీవ్, రాష్ట్ర కన్వీనర్ చింతపండు మహేందర్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

మున్నూరుకాపు సంఘం తెలంగాణ, మున్నూరుకాపు యువత ఆధ్వర్యంలో పార్లమెంట్ బిజెపి పార్టీ నిజామాబాద్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ధర్మపురి అరవింద్ కే మా సంపూర్ణ మద్దతును తెలియజేస్తాము అని మున్నూరు కాపు యువత రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజీవ్ అన్నారు. మున్నూరుకాపు సంఘం తెలంగాణ, మున్నూరుకాపు యువత ఆధ్వర్యంలో సంఘం రాష్ట్ర కన్వీనర్ చింతపండు మహేందర్ అధ్యక్షతన మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో మున్నూరు కాపు యువత రాష్ట్ర అధ్యక్షులు బండి సంజీవ్ మాట్లాడుతూ నిజామాబాద్ పార్లమెంట్ బీజేపీ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బీసీ బిడ్డ, మున్నూరుకాపు ముద్దుబిడ్డ ధర్మపురి అరవింద్ కు సంపూర్ణ మద్దతును ప్రకటిస్తున్నాం అన్నారు. బీసీ బిడ్డ మున్నూరుకాపు ముద్దుబిడ్డ ధర్మపురి అరవింద్ ను నిజామాబాద్ పార్లమెంట్ నుంచి రెండోసారి 2 లక్షల మెజా రిటీతో గెలిపించాలని పిలుపునివ్వడం జరిగిందని, మున్నూరు కాపు బిడ్డకు బీసీ రాజ్యాది, కారం రావాలన్నది బండి సంజయ్ గెలుపుతోనే సాధ్యమని తెలియ జేస్తున్నాం అన్నారు. ఈ తెలంగాణ రాష్ట్రంలో మున్నురు కాపులు సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా చాలా ఇబ్బందులు ఎదు ర్కొంటున్నారని తెలిపారు. రాజకీయంగా వెడక బడు తుండటమే దీనికి ప్రధాన కారణం కావడం తో మున్నూరు కాపులు రాజ్యాధికారం దిశగా అడుగులు వేయాలని,అది నిజామాబాద్ పార్లమెంట్ లో ఉన్న మున్నూరుకాపు కులంతోనే సాధ్యమని తెలియజేస్తున్నాం అన్నారు.ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొంగురాల రాజేష్, సంఘం రాష్ట్ర కార్యదర్శి ఇమ్మడిశెట్టి మోహన్, రాష్ట్ర నాయకులు చీరంజి, తిరుపతి, యువత జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీను పాల్గొన్నారు.

పైవెట్ ఆసుపత్రిలో బాలింత మృతి

వైద్యుల నిర్లక్ష్యం వల్ల మృతి అని, కుటింబీకుల ఆరోపణ

ఆసుపత్రి ముందు ఆందోళన

టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్

వైద్యుల నిర్లక్షం వలన ప్రైవెట్ ఆసుపత్రిలో బాలింత మృతి చెందిన ఘటన వెలుగుచూసింది. మృతురాలి కుటింబీకులు తెలిపిన ప్రకారం వివరాలు ఇలాయున్నాయి. కల్లడి గ్రామానికి చెందిన సుమలత అనే మహిళ, ఆర్మూర్ లోని తిరుమల ఆస్పత్రిలో చేరింది.రాత్రి రెండు గంటల సమయంలో,మగ బిడ్డకు జన్మనిచ్చింది. అనంతరం సుమలత బిడ్డను సైతం చూసుకుందని బాధితులు తెలిపారు .అయితే కొద్దిసేపటి తర్వాత అవురేషన్ చేసిన కుట్ల వద్ద నొప్పి ఉందని వైద్యులకు చెప్పడంతో, వైద్యులు ఇంజక్షన్ ఇవ్వగా. కొద్ది సేపటికే సుమలతమృతి చెందిందని తెలిపారు. వైద్యుల నిర్లక్ష్యం కారణంగానే సుమలత మరణించిందని ఆమె కుటుంబ సభ్యులు, బంధువులు ఆస్పత్రి ఎదుట ఆందోళనకు దిగారు.ఐఎంఏ సభ్యులు ఆస్పత్రికి రాగా వారినిసైతం అడ్డుకున్నారు. ఆర్మూర్ ఏసీపీ బస్వారెడ్డి, సీఐ రవికుమార్, ఎస్సైఅంజమ్మ, సిబ్బందితో కలిసి ఆస్పత్రికిచేరుకొని బాధితులను సముదాయించే ప్రయత్నం చేశారు.మృతురాలి కూటింబికులకు, లక్ష రూపాయలు ఇస్తామని ఈ విషయం తెలియకుండ డెడ్ బాడిని ఇంటికి తీసుకు పొమ్మని, తిరుమల దవాఖాన డాక్టర్ తెలిపారని. వారి నిర్లక్ష్యం వలన,ప్రాణాలు తీసిన డాక్టర్ కు శిక్షపడేవరకు ఊరుకునేది లేదని మృతురాలి కుటుంబీకులు తెలిపారు.

6 గ్యారంటీల హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ అన్ని మర్చిపోయింది

ఎంపీ గా గెలిపిస్తే నిజామాబాద్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా

బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ఆరు గ్యారంటీల హామీతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ అ హామీలు మర్చిపోయిందని బీఆర్ఎస్ నిజామాబాద్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ అన్నారు. హామీలు మరిచిన కాంగ్రెస్ కు ఈ ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెబుతారని హెచ్చరించారు.నిజామాబాద్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన మీట్ ది ప్రెస్ కార్యక్రమంలో బాజిరెడ్డి గోవర్ధన్ మాట్లాడారు. అర్వింద్ ముఖ్యం కాదు మోదీ ముఖ్యమని అంటున్నారని ఒక్కరోజు కూడా జిల్లా సమస్యలు పార్లమెంటులో ప్రస్తావించలేదని చెప్పారు.లోకల్ మానిపెస్టో కూడా ఆయనకు లేదని, గత ఎన్నికల్లో అర్వింద్ ఇచ్చిన పసుపు బోర్డు, గల్ఫ్ బోర్డ్, స్కిల్ డెవలప్‌మెంట్, షుగర్ ఫ్యాక్టరీలు తెరిపించడం వంటివేమీ ఆచరణకు నోచుకోలేదన్నారు. ఎంపి నిధులు ఎవరికిచ్చారో తెలియని పరిస్థితి ఉందని అభివృద్ధి చేయని అసమర్థుడు అర్వింద్ అని మండిపడ్డారు. మోదీ ప్రజలకు చేసింది శూన్యమన్న బాజిరెడ్డి బీఆరెస్ ప్రభుత్వం మూడున్నర లక్షల అప్పు తెచ్చినా అభివృద్ధి చేసిందని వివరించారు. 50 లక్షల కోట్ల ఆస్తులు పెంచారన్నారు. నల్లధనం తెచ్చి పేదల ఖాతాల్లో వేస్తానని,2 కోట్ల ఉద్యోగాలు యువతకు ఇస్తామని చెప్పిన మోదీ ఆ మాట మరిచి వంద లక్షల కోట్ల అప్పులు చేయడంతో పాటు ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మేశారని ధ్వజమెత్తారు. ప్రశ్నించే వారిని మోదీ ప్రభుత్వం జైల్లో పెడుతుందన్నారు. హిందూత్వం పేరిట అరవింద్ ప్రజలను రెచ్చగొట్టడం తప్ప ఐదేళ్లలో చేసింది శూన్యమన్నారు. గెలిస్తే పసుపుబోర్డు గెజిట్ ఆచరణలో నిజమయ్యేలా చూస్తానని, గల్ఫ్ ఫాలసీ తీసుకువస్తానని అన్నారు. రైల్వేరంగం అభివృద్ధికి కృషి చేస్తానన్న బాజిరెడ్డి స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ తీలుకు వస్తానని, స్మార్ట్ సిటీ కోసం కృషి చేస్తానని అన్నారు. ఎమ్మెల్సీ కవిత ప్రచారంలో లేకపోవడం బాధాకరమే అని, లోక్ సభకు పోటీ చేస్తుందని భావించి లిక్కర్ స్కాంలో కావాలని ఇరికించి ఆమెను జైలు పాలు చేశారని ఆరోపించారు. రాజకీయంగా తాను తప్ప ఎవరూ పైకి రావద్దని భావించే వ్యక్తి కాంగ్రెస్ అభ్యర్థి జీవన్ రెడ్డి అన్నారు. ఆయనతో ఒరిగెదేమీ లేదని, ఆయన మూడో స్థానానికి పరిమితమవుతారని చెప్పారు. ఎంఐఎం నేత అసద్ బీజెపి ఏజెంట్ అని ప్రియాంకా గాంధీ చెప్పారన్నారు. నిజామాబాదులో ఎంఐఎం బీఆరెస్ కు సపోర్ట్ చేస్తుందని భావిస్తున్నానన్నారు. బీజెపి, కాంగ్రెస్ పార్టీలు ఇద్దరిలో ఎవరైనా గెలువాలి గానీ బీఆరెస్ మాత్రం గెలవద్దని ఆ పార్టీ నేతలు మ్యాచ్ ఫిక్సింగ్ తో పనిచేస్తున్నాయన్నారు.
రెండు పార్టీలకు ప్రజలు పార్లమెంటు ఎన్నికల్లో కర్రు కాల్చి వాత పెడతారన్నారు. మెజారిటీ సీట్లు కచ్చితంగా బీఆరెస్ గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ మైనారిటీలను ఓటు బ్యాంకు రాజకీయాలకు వాడుకుంటుందన్నారు. మూడోస్థానంలో ఉన్న కాంగ్రెస్ కు ఓటేస్తే బీజెపి గెలుస్తుందని అందుకే సెక్యులర్ పార్టీ అయిన బీఆరెస్ కు ఓటేయాలన్నారు. మైనార్టీల సంక్షేమం కోసం బీఆరెస్ ప్రభుత్వం చాలా చేసిందన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి జీవన్ రెడ్డి నకిలీ సెక్యులర్ అని స్పష్టం చేశారు.

పేద ప్రజల సంక్షేమ కాంగ్రెస్ ద్వారా సాధ్యం

టైమ్ ఆఫ్ వార్త -మెండోరా

బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ నిజామాబాద్ పార్లమెంటు ఎన్నికల్లో ప్రచారంలో భాగంగా సోంపేట గ్రామంలో పనికి ఉపాధి పథకంలో పనిచేస్తున్న మహిళలు ఉద్దేశించి మహిళలను కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి టీ.జీవన్ రెడ్డిని గెలిపించాలని ఐదు నెలలు చేసిన మార్పును వివరించడం జరిగింది పార్టీలో చేరికలు:- సోంపేట గ్రామంలో గ్రామ యూత్ కాంగ్రెస్ పార్టీలోకి ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ పార్టీలోకి ఆహ్వానించి కండువా కప్పారు ఈ కార్యక్రమంలో పార్టీలో చేరిన యూత్ సభ్యులు టి మల్లేష్ మదన్ అంజన్న ముత్తన్న బ్రహ్మం రాజేశ్వర్ చిన్నయ్య దేవిడ్ జే శ్రీనివాస్.పార్లమెంట్ ఎన్నికలలో పార్లమెంట్ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జక్కా రాజేశ్వర్ యూత్ ను కోరడమైనది.ఈ కార్యక్రమంలో సొనపెట్ గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మాజీ సర్పంచ్ ప్రకాష్.సుభాష్.పులి గంగాధర్ పోచంపాడు సీనియర్ నాయకులు రిటైర్డ్ ఉద్యోగులు రెడ్డి. మాజీ సర్పంచ్ రమేష్. ఇమ్రాన్. జాన్ బాబు పాల్గొన్నారు

బాన్సువాడలో రాజా సింగ్ రోడ్ షోకు విశేష స్పందన

భారీ సంఖ్యలో తరలివచ్చిన యువకులు, బారాస నాయకులు, కార్యకర్తలు, మహిళలు....

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ మున్సిపాలిటీ కేంద్రంలో శుక్రవారం ఉదయం నిర్వహించిన గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ రోడ్ షోకు విశేష స్పందన లభించింది. భారీ సంఖ్యలో యువకులు, భాజపా నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, మహిళలు, తరలివచ్చి రోడ్ షోను విజయవంతం చేశారు. ఉదయం 10 గంటలకు రావాల్సి ఉండగా ఆలస్యంగా మధ్యాహ్నం 12 గంటలకు హెలికాప్టర్లో వీక్లీ మార్కెట్ ఆవరణలో దిగారు. వీక్లీ మార్కెట్ నుండి తాడ్ కోల్ చౌరస్తా, ప్రధాన రహదారి గుండా అంబేద్కర్ చౌరస్తా వరకు రోడ్ షో నిర్వహించారు. బిజెపి పాటలతో కాషాయం జండాలతో ప్రధాన రహదారి నిండిపోయింది. బిజెపి నాయకులు స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో గజమాలతో ఘన స్వాగతం పలికారు. టపాసుల మోతలతో, దేశభక్తి నినాదాలతో అంబేద్కర్ చౌరస్తా మారుమోగింది. ఈ సందర్భంగా గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ మాట్లాడుతూ సౌమ్యుడు నిస్వార్థపరులు ప్రజాసేవకు ముందుకు వచ్చిన జహీరాబాద్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి బీబీ పాటిల్ ను మే 13 నిర్వహించే పార్లమెంట్ ఎన్నికల్లో కమలం గుర్తుపై ఓటు వేసి ఆశీర్వదించి ఎంపీగా ఢిల్లీకి నరేంద్ర మోడీకి బహుమతిగా పంపితే కేంద్రమంత్రి పదవిలో వచ్చి జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తారని అన్నారు. గతంలో కేంద్రంలో 65 సంవత్సరాలు పాలించిన కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ప్రజా వ్యతిరేక కార్యక్రమాలను వివరించారు. నరేంద్ర మోడీ పాలనలో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా సంక్షేమ, అభివృద్ధి, కార్యక్రమాలను వివరిస్తూ, కమలం గుర్తుపై ఓటు వేసి బీబీ పాటిల్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కేంద్రంలో నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వం ఉంటేనే హిందువులకు మనుగడ ఉంటుందని లేనియెడల తీవ్రమైన కష్టాలు తప్పవని హెచ్చరించారు. హిందువుగా పరిగణించబడే ప్రతి ఒక్కరు కమలం గుర్తుపై ఓటు వేసి బిజెపి ప్రభుత్వాన్ని అధికారంలో తెచ్చేందుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షురాలు కుమారి అరుణతార,ఎమ్మెల్యే కాటేపల్లి వెంకటరమణారెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు ఎండాల లక్ష్మీనారాయణ తోపాటు బిజెపి నాయకులు పెద్దోళ్ల గంగారెడ్డి, గుడుగుడ్ల శ్రీనివాస్ గుప్తా, శ్రీనివాస్ గార్గే, పోతుల బొగడ శ్రీనివాస్ రెడ్డి తోపాటు కార్యకర్తలు, పాల్గొన్నారు.

జెడ్పి సమావేశం వాయిదా

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటి

జిల్లా పరిషత్ సర్వ సభ్య సమావేశం వాయిదా పడింది. జెడ్పి చైర్మన్ దాదన్నగారి విఠల్ రావు అధ్యక్షతన శుక్రవారం సర్వసభ్య సమావేశం జరగాల్సి ఉండగా, కోరంకు సరిపడా సంఖ్యలో సభ్యులు హాజరు కాకపోవడంతో గంట పాటు వేచి చూశారు. నిర్ణీత సమయం గడిచినప్పటికీ కోరం లేకపోవడంతో జెడ్పి చైర్మన్ సూచన మేరకు సమావేశాన్ని వాయిదా వేస్తున్నట్లు సీ.ఈ.ఓ ఉష ప్రకటించారు. తిరిగి ఎప్పుడు సమావేశం నిర్వహించేది తదుపరి తెలియజేస్తామని సూచించారు.

పోలింగ్ కేంద్రాలను సందర్శించిన జనరల్ అబ్జర్వర్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్

నిజామాబాద్ పార్లమెంటు నియోజకవర్గం పరిధిలోని బాల్కొండ, ముప్కాల్, మెండోరా మండల కేంద్రాల్లోని పోలింగ్ స్టేషన్లను ఎన్నికల సాధారణ పరిశీలకులు ఎలిస్ వజ్ ఆర్ శుక్రవారం సందర్శించారు. ఆయా పోలింగ్ స్టేషన్లలో అందుబాటులో ఉన్న సదుపాయాలు పరిశీలించారు. ఓటర్లు స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు వీలుగా ప్రతి పోలింగ్ స్టేషన్ లోమౌలిక వసతులు కల్పించాలని అధికారులకు సూచించారు. అబ్జర్వర్ వెంట ఎస్సీ కార్పొరేషన్ ఈ.డీ రమేష్, ఆయా మండలాల తహశీల్దార్లు, సంబంధిత అధికారులు ఉన్నారు.

బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బీజేపీలో చేరిక

టైమ్ ఆఫ్ వార్త - మాక్లూర్

మాక్లూర్ మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు, బడుగు సత్యనారాయణ (సత్యం). శుక్రవారం భారతీయ జనత పార్టీలో చేరారు. ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి సమక్షములో చేరగా, ఆయన బీజేపీ పార్టీ కండువా వేసి ఆహ్వానించారు.ఈ సందర్భంగా సత్యనారయణ మాట్లాడుతూ, మోదీ నాయకత్వంలో, బిజెపి ప్రభుత్వం చేసే అభివృద్ధికి ఆకర్షితులై,ఈరోజు బిజెపి పార్టీ లో చేరడం జరిగిందని అన్నారు. అలాగే వీరితోపాటు 50 మంది చేరారు .ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి,ధర్మపురి అరవింద్ ద్వారా ఆర్మూర్ నియోజగవర్గం అభివృద్ధి జరుగుతుందని, పార్టీ లో చేరినట్లు తెలిపారు. కార్యక్రమములో ఒడ్డెట్ పల్లి ఎంపీటీసీ గోపురు ఒడ్డెన్న, ఉపసర్పంచ్ మహేష్, మాదపూర్ మాజీ సర్పంచ్ దేవన్న, సత్యనారాయణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మానవత్వం చాటుకున్న ఏనుగు రవీందర్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

మాజీ శాసనసభ్యులు, బాన్సువాడ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి, ఏనుగు రవీందర్ రెడ్డి శుక్రవారం పోతంగల్ మండల్ కారేగం నుంచి పోతంగల్ వెళ్తుండగా మార్గ మధ్యలో పోతంగల్ చెక్పోస్ట్ కు దగ్గరలో కారు బైక్ ఢీకొని బైక్ పైనుంచి పడిపోయిన వ్యక్తిని గమనించి, అంబులెన్స్ కి ఫోన్ చేసి, అంబులెన్స్ వచ్చేంత వరకు ఉండి హాస్పిటల్ కి పంపించడం జరిగింది. బైక్ పై వస్తున్న సిరిపూర్ గ్రామస్తుడికి కాలు విరగడం జరిగింది. ఆయనకు చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. సమయానికి ఏనుగు రవీందర్ రెడ్డి స్పందించి గాయాల పాలైన వ్యక్తి కి వెంటనే ఆసుపత్రికి తరలించడంతో పెను ప్రమాదం నుండి ముప్పు తప్పింది.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శనివారం, 11-05-2024

పోలింగ్‌కు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

మోడల్ పోలింగ్ కేంద్రాల ఏర్పాటు

ఈవీఎంల తరలింపునకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ లో సీఈఓ

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్

పార్లమెంటు ఎన్నికల పోలింగ్ ప్రక్రియను పకడ్బందిగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ సూచించారు. ఈ నెల 13న జరుగనున్న పోలింగ్ కోసం చేపట్టాల్సిన ఏర్పాట్లు, పోస్టల్ బ్యాలెట్, ఓటరు సమాచార స్లిప్పుల పంపిణీ, డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాల వద్ద తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఈవీఎం యంత్రాల తరలింపు, కౌంటింగ్ ఏర్పాట్లు తదితర అంశాలపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్లకు పలు సూచనలు చేశారు. ఇటీవలే శాసన సభ ఎన్నికలు నిర్వహించిన విషయాన్ని సీఈఓ ప్రస్తావిస్తూ, ప్రస్తుత పార్లమెంటు ఎన్నికలను మరింత మెరుగైన రీతిలో పకడ్బందీగా నిర్వహించాలన్నారు. పార్లమెంటు నియోజకవర్గాల వారీగా పోస్టల్ బ్యాలెట్‌లను వేరు చేస్తూ, సంబంధిత సెగ్మెంట్లకు పంపించాలన్నారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల ద్వారా పోలింగ్ సామాగ్రి పంపిణీ చేసేందుకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని, ఎలాంటి తప్పిదాలకు తావులేకుండా చూడాలన్నారు. ఒకవేళ వర్షాలు కురిసినా ఈవీఎంలు, ఇతర పోలింగ్ సామాగ్రి తడిసిపోకుండా అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పోలింగ్ కేంద్రాలలో టెంట్లు, విద్యుత్ వసతి, తాగు నీరు, టాయిలెట్, ఫ్యాన్లు, అందుబాటులో ఉన్న చోట కూలర్లు వంటి వసతులను కల్పించాలన్నారు. పోలింగ్ కు మరికొద్ది గంటల వ్యవధి మాత్రమే మిగిలి ఉన్న నేపథ్యంలో నగదు, మద్యం, విలువైన వస్తువుల పంపిణీ వంటి వాటిపై గట్టి నిఘా పెట్టాలని, ఫిర్యాదులు అందిన వెంటనే స్పందించాలని సూచించారు. ముఖ్యంగా సరిహద్దు చెక్ పోస్టుల వద్ద తనిఖీలు ముమ్మరం చేయించాలన్నారు. మాక్ పోల్, పోలింగ్ ప్రక్రియల సందర్భంగా ఈవీఎంలలో సాంకేతిక సమస్యలు తలెత్తితే, ఈ.సీ మార్గదర్శకాలను పాటించాలని అన్నారు. ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో ముగ్గురు చొప్పున ఇంజినీర్లు అందుబాటులో ఉంటారని, సెక్టోరల్ అధికారులు వారిని సంప్రదించేలా చూడాలన్నారు. నిర్దేశిత సమయానికి పోలింగ్ ప్రారంభం అయ్యేలా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలన్నారు. ఎక్కడ కూడా రీపోలింగ్ కు ఆస్కారం లేకుండా నిబంధనలకు అనుగుణంగా పోలింగ్ ప్రక్రియ కొనసాగాలని సూచించారు. పోలింగ్ అనంతరం పోలింగ్ కేంద్రాల నుంచి కౌంటింగ్ కేంద్రం స్ట్రాంగ్ రూమ్ కు ఈవీఎంల తరలింపు కోసం అవసరమైన వాహనాలను సిద్ధం చేయాలని, పోలీసు బందోబస్తు మధ్యన వాటిని తరలించాలని, సెక్టోరల్ అధికారులు క్రియాశీలక పాత్ర పోషించాలన్నారు. పోలింగ్ సిబ్బంది సకాలంలో పోలింగ్ కేంద్రాలకు చేరుకుని, మాక్ పోల్ నిర్వహించాలని, పోలింగ్ సజావుగా జరిగే విధంగా విధులు నిర్వహించాలని, అవాంఛనీయ ఘటనలు జరిగేందుకు ఆస్కారం ఉన్న పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ నిర్వహించాలని, కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి పోలింగ్ ప్రక్రియను నిరంతరం పర్యవేక్షించాలని అన్నారు. ఈసీ మార్గదర్శకాల ప్రకారం కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి... కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సంబంధిత అధికారులతో మాట్లాడుతూ.. ఈ.సీ మార్గదర్శకాల ప్రకారం పోలింగ్ నిర్వహణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పార్లమెంటు సెగ్మెంట్ పరిధిలోని ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో మహిళలు, యువత, దివ్యాంగులను పోలింగ్ లో భాగస్వామ్యం చేసేలా, ఆ సందేశం స్పష్టంగా తెలిసేలా మోడల్ పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసి సదుపాయాలను సరిచూసుకోవాలని అన్నారు. సైలెన్స్ పీరియడ్ లో పాటించాల్సిన నిబంధనలు పక్కాగా అమలయ్యేలా చూడాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీకి భారీ మెజారిటీ అందించాలి

కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం..

పంట పొలాలకు మొరం రోడ్లు వేయిస్తాం..

పట్టాలు లేని రైతులకు పట్టాలు అందిస్తాం..ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి..

టైమ్స్ ఆఫ్ వార్త - బోధన్

నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి భారీ మెజారిటీ అందించాలని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ఓటర్లను కోరారు. శుక్రవారం బోధన్ మండలంలోని రాజీవ్ నగర్ తండా, ఊట్పల్లి గ్రామాలలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్ తో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని,అసెంబ్లీ ఎన్నికలల్లో ఇచ్చిన హామీలను అమలు పరుస్తున్నామన్నారు. గ్రామంలో తాగు నీటి ఎద్దడి తలెత్తకుండా తగు చర్యలు తీసుకుంటామని భరోసానిచ్చారు. రైతులు పంట పొలాలకు వెళ్లే దారిలో మొరం రోడ్లు వేయిస్తామని హామీ ఇచ్చారు. గ్రామంలోని చెరువు తూము, కెనాల్ లను అభివృద్ధి పరుస్తామని పేర్కొన్నారు. పట్టాలు లేని రైతులకు పట్టాలు ఇస్తామన్నారు. గతంలో ఊట్పల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చామని, మళ్ళీ ఇప్పుడు విడతల వారిగా ఇందిరమ్మ ఇండ్లు అందిస్తామన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మరింత అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. ఈ సందర్భంగా హస్తం గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పిసిసి డెలిగేట్ గంగాశంకర్, మండల అధ్యక్షులు నాగేశ్వర్ రావు,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నరేందర్ రెడ్డి, నాయకులు సంజీవరెడ్డి, సాయి రెడ్డి, టప్ప సాయిలు, అబ్దుల్ ఖాదర్, అశోక్ రెడ్డి, నరేందర్ గౌడ్, ఇస్మాయిల్, నర్సయ్య, జమీల్,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బీర్కూరు మండల కేంద్రంలో కాంగ్రెస్ ఎన్నికల ప్రచారం చేపట్టిన ఏనుగు మంజులా రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గం బీర్కూరు మండల కేంద్రంలో శుక్రవారం బాన్సువాడ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్, మాజీ ఎమ్మెల్యే, ఏనుగు రవీందర్ రెడ్డి సతీమణి ఏనుగు మంజులా రెడ్డి జహీరాబాద్ పార్లమెంట్ ఎన్నికల ప్రచారాన్ని చేపట్టారు. స్థానిక కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలతో కలిసి ఇంటింటికి తిరుగుతూ, అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న ప్రజా సంక్షేమ, అభివృద్ధి, కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ, మే 13న నిర్వహించే పార్లమెంట్ ఎన్నికల్లో హస్తం గుర్తుపై ఓటు వేసి, జహీరాబాద్ పార్లమెంట్ కు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి సురేష్ శెట్కర్ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్ మహాశయులను అభ్యర్థించారు. ఆమె వెంట స్థానిక బీర్కూరు మండలం కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు, తదితరులు, ఉన్నారు.

బాన్సువాడ పెద్ద మజీద్ వద్ద పార్లమెంట్ ఎన్నికల ప్రచారం..

డిసిసిబి మాజీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ

పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బారాస పార్టీ జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి గాలి అనిల్ కుమార్ కి మద్దతుగా బాన్సువాడ పట్టణంలోని పెద్ద మజీద్ వద్ద శుక్రవారం ప్రత్యేక ప్రార్థనల అనంతరం ముస్లిం సోదరులను స్థానిక ప్రజాప్రతినిదులు, నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించిన ఉమ్మడి నిజామాబాద్ జిల్లా డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో పెద్ద మజీద్ కమిటీ ప్రతినిధులు, బారాస నాయకులు, ప్రజాప్రతినిధులు ,కార్యకర్తలు, మైనారిటీ సోదరులు, తదితరులు, పాల్గొన్నారు.

బాన్సువాడ గూడెం గల్లి బారాస నాయకులు కాంగ్రెస్‌లో చేరిక

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ మున్సిపాలిటీ పరిధిలోని గూడెం గల్లి ప్రాంతానికి చెందిన బారాస నాయకులు బాన్సువాడ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్, మాజీ ఎమ్మెల్యే, ఏనుగు రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. నూతనంగా పార్టీలో చేరిన నాయకులకు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి సాధార 0 గా ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు ప్రకటించారు. నూతనంగా కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో లింగాల సంతోష్ రెడ్డి ,పోచమ్మ కాడి సాయిలు, కొండని రాము, పోల్కం రాజు, సొట్టబోయిన సురేష్, బర్ల సంపత్ ,తదితరులు, ఉన్నారు.

కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం

తెలంగాణ రాష్ట్రం ఇచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వమే

కర్ణాటక మంత్రి బోసు రాజు

పోరాడి సాధించుకున్న తెలంగాణలో కేసీఆర్ ఫలితాలు అనుభవించారు

ఫలితాలు అనుభవించిన కేసీఆర్ రాష్ట్రాన్ని అప్పుల్లో ముంచేశాడు

మాజీ మంత్రి మండవ వెంకటేశ్వరరావు

టైమ్స్ ఆఫ్ వార్త నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో సోనియా గాంధీ నాయకత్వంలో తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఇచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, ఈ పార్లమెంట్ ఎన్నికల తర్వాత కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయం అని కర్ణాటక మంత్రి బోస్ రాజు అన్నారు. నిజామాబాద్ లోని హోటల్ కృష్ణ హోటల్ లో కర్ణాటక మంత్రి బోస్ రాజు, మాజీ మంత్రి మండవ వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఎన్నికల సమావేశం నిర్వహించారు. మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, ఎమ్మెల్సీ, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు, రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ముందుగా మండవ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కష్ట నష్టాలను కాంగ్రెస్ పార్టీ బరించి, పోరాటాలు చేసి తెచ్చుకున్న ఫలితాలను కేసీఆర్ అనుభవించాడని, కష్టం ఒకరు చేస్తే ప్రతిఫలం ఇంకొకరు పొందారని ఆయన అన్నారు. మిగిలి రాష్ట్రంగా తెలంగాణను అప్పగిస్తే ఇప్పుడు దానిని అప్పుల రాష్ట్రంగా మార్చాడని, ఇప్పుడు రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీకి రెండు సవాళ్లు వున్నాయని, ఒకటి అప్పులను చేల్లిస్తూ ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నేర్చాలని ఇలాంటి పరిస్థితుల్లో కూడా రేవంత్ రెడ్డి ఎంతో బలమైన నమ్మకంతో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేరుస్తున్నారను ఆయన అన్నారు. కేసీఆర్ 7500 లక్షల కోట్ల రూపాయలు అప్పులు చేసి 45 వేల కోట్ల బిల్లులు అన్ని శాఖల్లో పెండింగులో పెట్టారని ఆయన అన్నారు. కేసీఆర్ దిగిపోతు 7500వేల కోట్ల రూపాయలు రైతు బంధు వేశామని చెప్తున్నాడని, మరి రైతుల ఖాతాలో డబ్బులు రాలేవు, టిఆర్ఎస్ నాయకులు 7500 కోట్లు ఎవరు తీసుకువెళ్లారని మండవ వెంకటేశ్వరరావు ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలో రైతు బంధు 15000 రూపాయలు ఇవ్వాల్సి వుండగా ఇది పాత పథకం కావున నడుస్తున్న పరిస్తుల్లను బట్టి పాత పద్ధతిలో వేశామని వచ్చే సాగులో 7500 రూపాయల చొప్పున ఇస్తామని, ఇప్పుడు రాష్ట్రంలో వంద శాతం రైతు బందు వేశామని ఆయన అన్నారు. కేసీఆర్ ఎన్నికల్లో లక్ష రూపాయల రుణమాఫీ చేస్తామని చెప్పి చేయాల పోవడం ద్వారా ఇప్పుడు రైతులకు రుణాలు 2 లక్షల వరకు వడ్డీతో కలిపి అయ్యాయని, వీటిని నిబద్ధతతో ఒక చాలెంజిగా రేవంత్ రెడ్డి ఆగస్టు 15వ తేదీవరకు మాఫీ చేస్తామని చెప్తున్నడని, కచ్చితంగా ఆగస్టు 15 తేదీ వరకు రైతు రుణమాఫీ చేసి రైతులకు ఊరట కల్పిస్తామని, టిఆర్ఎస్ నాయకుల నోర్లు ముయిస్తమని మండవ అన్నారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం రైతులను ప్రజలను మోసం చేసిందని, ప్రజలకు ఆదాయం పెంచుతామని అన్నింటి ధరలు పెంచిందని, రైతులకు రుణాలు మాఫీ చెయ్యకుండా మద్దతు ధరకు చట్టబద్ధత ఇవ్వడం లేదని, పంటలకు మద్దతు ధర కల్పించడం లేదని, తద్వారా రాజదాని సరిహద్దుల్లో రైతు వ్యతిరేక చట్టాలకు మోడీకి వ్యతిరేకంగా రైతులు ఉద్యమాలు చేస్తున్నారని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ మొదలుపెట్టిన ఉపాధి హామీ కూలీకి ప్రస్తుతం 200 రోజువారి కూలీని ఉందని, దీనిని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే 400 రూపాయలకు పెంచుతుందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా కర్ణాటక మంత్రి బోస్ రాజు మాట్లాడుతూ ఎన్నికలలో పార్టీలు హామీలు ఇవ్వడం సహజమేనని కానీ మొదటిసారి దేశంలో ఎక్కడా లేనివిధంగా గ్యారంటీ అనే పదాన్ని ఇచ్చిన హామీలకు గ్యారెంటీ కార్డును ఇచ్చింది కర్ణాటక రాష్ట్రంలో అని, దానికి వచ్చిన స్పందన చాలా బాగుందని ముఖ్యంగా మహిళలు యువకులు సానుకూలంగా స్పందించాలని ఆయన అన్నారు. కర్ణాటక రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఇచ్చిన గ్యారెంటీ ల మేరకు 56 వేల కోట్ల రూపాయలతో గ్యారంటీలను అమలు చేశామని ఆయన అన్నారు. అదే పద్ధతిలో గ్యారంటీలను తెలంగాణ రాష్ట్రంలో కూడా ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చి ఎన్నికలలో విజయం సాధించడం జరిగింది విజయం సాధించిన కొద్ది రోజుల్లోనే ఐదు గారెంటీలను రేవంత్ రెడ్డి గారు రాష్ట్రంలో అమలు చేశారని, అదే ధీమాతో ప్రస్తుతం కేంద్రంలో కూడా రాహుల్ గాంధీ పంచ్ న్యాయ్ పేరుతో ఐదు గ్యారెంటీలను ప్రజలకు ఇచ్చారని, కచ్చితంగా కాంగ్రెస్ పార్టీ మాట ఇచ్చింది అంటే మాట మీద నిలబడి ఉంటుందని, అధికారంలోకి రాగానే ఇచ్చిన ఐదు గ్యారంటీలను కచ్చితంగా నెరవేరుస్తామని బోస్ రాజు అన్నారు. ఈ కార్యక్రమంలో రూరల్ ఎంఎల్ఏ భూపతి రెడ్డి, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తహర్ బిన్ హాందన్, ప్రేమలత అగర్వాల్, కేశ వేణు, గంగా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సంగమేశ్వర్ కాలనీలో కాంగ్రెస్ నాయకుల పార్లమెంట్ ఎన్నికల విస్తృత ప్రచారం..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

పాత బాన్సువాడ లోని సంగమేశ్వర్ కాలనీలో 235. ,237, బూత్లలో కుమార్ సేటు మాజీ జెడ్పిటిసి సభ్యులు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సురేష్ షెట్కర్ ని అధిక మెజార్టీతో గెలిపించాలని ప్రచారం చేయడం జరిగినది. ఈ ప్రచారంలో జిల్లా మైనార్టీ అధ్యక్షులు అబ్దుల్ కాలేక్, మాజీ ఎంపిటిసి శేఖర్ గౌడ్ , మాజీ వార్డు సభ్యులు గుడాల నగేష్, సొసైటీ డైరెక్టర్ రేంజర్ల సాయిలు, మాజీ వార్డు సభ్యులు రైస్., మాజీ వార్డు సభ్యులు జహీరుద్దీన్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు వెంకన్న యాదవ్ ,కొట్టంలో గంగాధర్, దాసరి శ్రీను, మాజీ వార్డు సభ్యులు కాంగ్రెస్ నాయకులు వాజిద్ డాక్టర్ ,పట్టణ మైనార్టీ ఉపాధ్యాయులు మన్నాన్, కాంగ్రెస్ నాయకులు ఎరుకల రాములు, కార్యకర్తలు, పాల్గొన్నారు.



బరంగ్ ఏడికిలో బిజెపి నాయకుల పార్లమెంట్ ఎన్నికల విస్తృత ప్రచారం

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గం బీర్కూరు మండలంలో బరంగేడిగి గ్రామంలో జహీరాబాద్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి బీబీ పాటిల్ కి మద్దతుగ ఇంటింటికి ప్రచారంలో పాల్గొన్న ఓబీసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్ గార్గే.వారితో పాటు గ్రామ బీజేపీ కార్యకర్తలు చైనపురం రమేష్, బస్వరాజు, లక్కపల్లి రాజు,పోచుగొండ,బసవయ్య,గంగారం,సాయి చరణ్ లు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శనివారం,
11-05-2024

దవాఖాన బావి షెడ్డు కూల్చిన వారిపై క్రిమినల్ కేసు నమోదు చేయాలి

అసైన్డ్ ల్యాండ్ కి ఇంటి నిర్మాణ కోసం పర్మిషన్ ఇచ్చిన కార్యదర్శి పై చర్యలు తీసుకోవాలి

ఎర్ర అఖిల్ కుమార్ సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి

టైమ్స్ ఆఫ్ వార్త - సూర్యాపేట జిల్లా ప్రతినిధి

తుంగతుర్తి పట్టణ కేంద్రంలో 60 సంవత్సరాలకు పైబడి ఉన్న దవాఖాన బావి షెడ్డును ఒక ప్రక్క, మరొక ప్రక్కన బావి నిర్మాణాంచులను రాత్రికి రాత్రే ధ్వంసం చేసినవారిపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ రోజు తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలోని కామ్రేడ్ దుబ్బాక సంజీవరెడ్డి విజ్ఞాన కేంద్రంలో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి ఎర్ర అఖిల్ కుమార్ మాట్లాడుతూ తుంగతుర్తి పట్టణ కేంద్రానికి చెందిన దవాఖాన బావి ఒకప్పుడు కరువు కాటకాల్లో ఎంతోమంది కుటుంబాలకు నీళ్లు ఇచ్చిన చరిత్ర గల బావి అన్నారు. ఆ బావి పక్కన అసైన్డ్ ల్యాండ్ ఉన్నది అని తెలిపారు. ఆ భూమి చేతులు మారి, మరొకరు కొనుగోలు చేశారు అన్నారు. 50 సంవత్సరాల తర్వాత నేడు ఇంటి నిర్మాణం చేయదలచిన వారి దగ్గర స్థానిక కార్యదర్శి డబ్బులకు దాసోహమై వారికి పర్మిషన్ ఇచ్చినట్లు విమర్శించారు. దీనితో వారు భూమి కొన్నప్పుడు మాకు బాట ఉన్నది అని మాయమాటలు చెప్తూ రాత్రికి రాత్రే దవాఖాన బావి షెడ్డును, బావి అంచును జెసిబి సహాయంతో కూల్చారు అన్నారు. అన్యాక్రాంతమవుతున్న ప్రభుత్వ భూములను కాపాడి, ధ్వంసం చేసిన వారిపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. దీనిపై జిల్లా కలెక్టర్ పూర్తిస్థాయిలో విచారణ జరిపి క్రిమినల్ కేసు నమోదు చేయాలని కోరారు. ఈ సమావేశంలో అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పేర్ల నాగయ్య,పార్టీ జిల్లా నాయకులు వేర్పుల లక్ష్మయ్య, అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య జిల్లా కన్వీనర్ గొడ్డలి నర్సయ్య, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ కరుణాకర్, పిఓడబ్ల్యు నాయకులు బయ్యక్క తదితరులు పాల్గొన్నారు.

బోర్లంలో కాంగ్రెస్ నాయకుల పార్లమెంట్ ఎన్నికల ముందర ప్రచారం..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సురేష్ శెట్కార్ తరపున, బాన్సువాడ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే, ఏనుగు రవీందర్ రెడ్డిఆదేశాల మేరకు శుక్రవారం బాన్సువాడ మండలం బోర్లం గ్రామంలో 214 బూతు లో ఎంపీటీసీ సభ్యురాలు పెద్దపట్లోల శ్రావణి దేవేందర్ రెడ్డి, సొసైటీ డైరెక్టర్ గుబ్బురు రాణి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జనార్దన్ రెడ్డి ,దడ్గి హైమద్ ఇంటింటి ప్రచారం చేయడం జరిగింది. జహీరాబాద్ ఎంపీ అభ్యర్థిగా సురేష్ కుమార్ షట్కార్ ని కాంగ్రెస్ పార్టీ చేతుగుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని , ఇంటింటికి తిరిగి కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరుగ్యారెంటీ పథకాలను వివరించడం జరిగింది. 15 ఆగస్టు లోపు పంట రుణాలు రెండులక్షలురుణమాఫీఅమలు చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఇంటింటికి తిరిగి చేతుగుర్తుకు ఓటేయాలని ఓటరు మహాశయులను ప్రజలను అభ్యర్థించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సునుగురుపెద్ద బసవయ్య ,మద్దెలచెరువు గంగారాం, ఎక్స్ సదర్ షేక్ మహబూబ్, బేగరి సాయిలు, జామా మజీద్ సదర్ హర్షద్ ఖాన్, మజీద్ సెక్రటరీ మంజూరు, కాంగ్రెస్ పార్టీ కుటుంబసభ్యులు, కార్యకర్తలు, పాల్గొనడం జరిగింది.

19వ వార్డులో పాదయాత్రగా బారాసా నాయకుల పార్లమెంట్ ఎన్నికల ముమ్మర ప్రచారం

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ మున్సిపాలిటీ పరిధిలోని 19వ వార్డులో బారాస పార్టీ ఇన్చార్జ్ గురువినయ్ కుమార్ గురు స్వామి ఆధ్వర్యంలో శుక్రవారం బారాస నాయకులు, కార్యకర్తలు, పెద్ద ఎత్తున తరలివచ్చి పాదయాత్రగా ఇంటింటికి తిరుగుతూ ముమ్మర ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బారాస ప్రభుత్వంలో చేపట్టిన ప్రజా సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరిస్తూ, మే 13 నిర్వహించే పార్లమెంట్ ఎన్నికల పోలింగ్లో కారు గుర్తుపై ఓటు వేసి, బారాస పార్టీ బలపరిచిన జహీరాబాద్ పార్లమెంట్ అభ్యర్థి గాలి అనిల్ కుమార్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్ మహాశయులను అభ్యర్థించడం జరిగింది. బారాస పార్టీకి, మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డికి, మాజీ డిసిసిబి చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డికి, అనుకూలంగా పెద్ద ఎత్తున నినాదించారు. ఈ కార్యక్రమంలో 19 వ వార్డు బారాస పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, కాలనీవాసులు, తదితరులు, పాల్గొన్నారు.

కిష్టాపూర్ లో కాంగ్రెస్ ముమ్మర ప్రచారం...

టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గం బీర్కూరు మండలంలోని కిష్టాపూర్ గ్రామంలో కాంగ్రెస్ నాయకులు ముమ్మర ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ పుల్లెన్ బాబురావు ఆధ్వర్యంలో 182వ బూత్ పరిధిలో ప్రజలను కలిసి రాబోయే జహీరాబాద్ ఎన్నికల్లో కాంగ్రెస్ చెయ్యి గుర్తుకు ఓటు వేసి ఎంపీ అభ్యర్థి సురేష్ షెట్కర్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను తప్పక అమలు చేస్తుందని, ఆగస్టు 15 వరకు రుణమాఫీ చేస్తుందని ప్రజలకు తెలిపారు. రాబోయే జహీరాబాద్ పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ భారతి సాయిలు, మాజీ సర్పంచ్ గంగూగొండ, మారుతి రెడ్డి, ఆత్మారాం వెంకటేశం, పరుసు, హనుమంతు, వడ్ల లక్ష్మణ్ అట్కురి కృష్ణ, గంగారం, తదితరులు పాల్గొన్నారు.

డబుల్ ఇళ్ల పెండింగ్ బిల్లులు ఇప్పించే బాధ్యత మాది.. : ఏనుగు రవీందర్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గం బీర్కూరు మండలంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించుకొని పెండింగ్ బిల్లుల లబ్ధిదారులకు బిల్లులు ఇప్పించే బాధ్యత కాంగ్రెస్ పార్టీ దని బాన్సువాడ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే, ఏనుగు రవీందర్ రెడ్డి తెలిపారు. బీర్కూరు మండల కేంద్రంలో జహీరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సురేష్ షట్కర్ తో కలిసి నిర్వహించిన రోడ్ షోలో ఆయన మాట్లాడారు ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా నూతనంగా నిర్మించే లబ్ధిదారులకు 5 లక్షల రూపాయలు అందిస్తామని హామీ ఇచ్చారు. మే 13న నిర్వహించే పార్లమెంట్ ఎన్నికల్లో హస్తం గుర్తుపై ఓటు వేసి, కాంగ్రెస్ పార్టీ బలపరిచిన జహీరాబాద్ పార్లమెంట్ అభ్యర్థి సురేష్ షెట్కర్ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్ మహాశయులను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు య లమంచిలి శ్రీనివాసరావు, మొహ రి ల్ శ్రీనివాసరావు, తోపాటు స్థానిక కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు, తదితరులు ,పాల్గొన్నారు.

ఉపాధి హామీ కూలీల దగ్గరికి వెళ్లి బిఆర్ఎస్ నాయకులు విస్తృత ప్రచారం...

అనిల్ కుమార్ కు మద్దతుగా ..

టైమ్స్ ఆఫ్ వార్త- బాన్సువాడ:

బాన్సువాడ గ్రామీణ మండలం బోర్లం గ్రామ ఉపాధి హామీ కూలీల దగ్గరకు వెళ్లి జహిరాబాద్ ఎంపీ అభ్యర్థి గాలి అనిల్ కుమార్ కు మద్దతుగా కూలీలకు త్రాగు నీరు పనియాలు ఇస్తూ పని జరిగే ప్రదేశం లో కారు గుర్తు కు ఓటు వేయాలని కూలీలను కోరారు. ఈ కార్యక్రమం లో బాన్స్ వాడ మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సింలు, బి ఆర్ ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు గోపన్ పల్లి సాయిలు, బోర్లం బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు మంద శ్రీనివాస్, మన్నె చిన్న సాయిలు, కే. విద్యాసాగర్ రెడ్డి ,మమ్మాయి కాశీరం, సయ్యద్ సులేమాన్, సున్గురు సత్యం ,మన్నె రమేష్ ,కాదిరెడ్డి శ్రీనివాస్, ఏదే రవి, హైమద్, మద్ది మొగులయ్య ,తదితరులు, పాల్గొన్నారు.

కోటగిరి, పోతంగల్ మండలాలలో బారాస పార్లమెంట్ అభ్యర్థి గా

అనిల్ కుమార్ కు మద్దతుగా

మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి ప్రచారం....

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:.

పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బారాస పార్టీ జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి గాలి అనీల్ కుమార్ కి మద్దతుగా కోటగిరి, పోతంగల్ మండలాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించి, పార్టీ శ్రేణులతో సమావేశాలు నిర్వహించిన మాజీ శాసన సభాపతి, మాజీ మంత్రి, బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి .పోతంగల్ మండలం కల్లూరు, జల్లాపల్లి అబాది, జల్లా పల్లి ఫారం. పోతంగల్ మండల కేంద్రం ,కోటగిరి మండలం లింగాపూర్, శ్రీనివాస కాలనీ, కోటగిరి మండల కేంద్రం, ఎతోండ లలో నిర్వహించిన ఈ ఎన్నికల ప్రచారాలు, బారాస పార్టీ సమావేశాలలో పాల్గొన్న నాయకులు పోచారం సురేందర్రెడ్డి స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు,కార్యకర్తలు. ఈసందర్భంగా పోచారం మాట్లాడుతూ.. కసీఆం నాయకత్వంలోని గత బిఆర్ యస్ పార్టీ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అన్నింటిని అమలు చేసింది. కానీ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదు. ఈ మోసాన్ని ప్రజలకు వివరించాలి. బిఆర్ యస్ పార్టీ అభ్యర్థులు ఎంపీ లుగా గెలిస్తేనే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం దిగివచ్చి ఇచ్చిన హామీలను అమలు చేస్తుందని ప్రజలకు తెలియజేయాలి. అందరం కలిసి మన పార్టీ అభ్యర్థి గాలి అనీల్ కుమార్ ని మంచి మెజారిటీతో గెలిపించాలి అని ఓటర్ మహాశయులను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల బారాస ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, బారసా కుటుంబ సభ్యులు, తదితరులు, పాల్గొన్నారు.

ప్రజలంతా ఏకమై ఇండియా కూటమిని గెలిపించుకోవాలి

- సిపిఎం రాష్ట్ర నాయకులు కాసాని ఐలయ్య

టైమ్స్ ఆఫ్ వార్త - చంద్రుగొండ

కేంద్రంలో ఉన్న మోడీని ఓడించి దేశాన్ని కాపాడుకుందామని సిపిఎం పార్టీ రాష్ట్ర నాయకులు కాసాని ఐలయ్య ఓటర్లను అభ్యర్థించారు. శుక్రవారం చంద్రగొండ సిపిఎం పార్టీ కార్యాలయంలో చంద్రుగొండ, అన్నపురెడ్డిపల్లి, ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కాసాని ఐలయ్య మాట్లాడుతూ... ఇండియా కూటమిని ప్రజలందరూ గెలిపించాలన్నారు. ఖమ్మం పార్లమెంటుకు పోటీ చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి రఘురాం రెడ్డి, చేతి గుర్తుపై ఓటు వేసి గెలిపించాలన్నారు. అలాగే బిజెపి దాని మిత్ర ప్రక్షాలను ఓడించాలన్నారు. ఎమర్జెన్సీ మించిన నియంతృత్వ పోకడలు పోతున్న బిజెపి కి ఈసారి ఎన్నికల్లో బుద్ధి చెప్పాలన్నారు. ఈ పదేళ్ల మోదీ పాలనలో ప్రజా సమస్యలు పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైనట్లు ఆయన విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య, నియోజకవర్గ ఇన్చార్జి కొక్కెరపాటి పుల్లయ్య, జిల్లా నాయకులు కొండపల్లి శ్రీధర్, మండల కార్యదర్శి ఐలూరి రామిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అభ్యర్థి రఘురాంరెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ విస్తృత ప్రచారం

టైమ్స్ ఆఫ్ వార్త - చంద్రుగొండ

ఖమ్మం పార్లమెంటుకు కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేస్తున్న గ్రామ సహాయం రఘురాంరెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ శుక్రవారం రవి కంపాడు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంటింట ప్రచారం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక చేపడుతున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ ఓట్లు అభ్యర్థిస్తున్నారు. ఆరు గ్యారెంటీల గురించి ప్రచారం చేస్తూ ఓట్ల అభ్యరి స్తున్నారు. చేతి గుర్తుకు ఓటెయ్యాలని ప్రచారం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు బోగినబోయిన కోటేశ్వరరావు,కుక్కల ముత్యాలరావు,సతీష్, గోవిందరావు, సైదులు, కుక్కల రాములు,పోతురాజు శ్రీను,భుక్య రమేష్,కిషన్,తిరుమలరావు, తదితరులు పాల్గొన్నారు.

రైలు గేట్ ఢీకొని వ్యక్తికి తీవ్ర గాయాలు

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండల కేంద్రంలోని రైలు గేట్ ఢీకొని ఓ వ్యక్తికి తీవ్ర గాయా లయ్యాయి. వివరాల్లోకి వెళితే. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఎడపల్లి గ్రామానికి చెందిన కుర్మా మల్లయ్య గ్రామంలో నుండి తన అవసర నిమిత్తం నయాబాద్ కు వెళ్లే క్రమంలో నిజామాబాద్ బోధన్ ప్రధాన రహదారిపై ఎడపల్లిలో గల రైల్వే గేటు రైలు వస్తున్న క్రమంలో గేట్ కీపర్ గేటు వేయడంతో క్షతగాత్రుడు గేటును దాటుకొని వెళ్తానని ముందుకు పోనించడంతో గేటును ఢీకొని కిందపడి తలకు తీవ్ర గాయాలు అవడంతో తీవ్ర రక్తస్రావం అయ్యింది. బాధితుడిని స్థానికులు హుటాహుటిన అంబులెన్సులో చికిత్స నిమిత్త కొరకు నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

బిఆర్ఎస్ నాయకుల ఇంటింటి ప్రచారం

టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి నిజాంపేట్

మెదక్ జిల్లా నిజాంపేట మండలం చల్మెడ గ్రామంలో టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు నాయకులు ఇంటింటి ప్రచారం మొదలుపెట్టారు. నమూనా గుర్తులను కరపత్రాలను పట్టుకొని ప్రతి ఒక్కరికి వివరిస్తూ ప్రచారం చేశారు ఈ కార్యక్రమంలో మండల ఎంపిటిసి ఫోరమ్ అధ్యక్షుడు బాల్రెడ్డి, మరియు చల్మెడ గ్రామ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రాగుల బాబు, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఆకుల మహేష్, వీరి సమక్షంలో వాడ వాడల ఇంటింటికి తిరిగి మెదక్ ఎంపీ వెంకట్రాంరెడ్డిని అధిక మెజారిటీతో ఓటు వేసి గెలిపించాలనిప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఆకుల మైపాల్, స్వామి, పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శనివారం, 11-05-2024

పూల్లూరులో... జన ప్రభంజనం...

టైమ్స్ అఫ్ వార్త బ్యూరో:

సిద్దిపేట నియోజకవర్గంలో పార్లమెంట్ అభ్యర్థి నీలం మధుకు మద్దతుగా ఎన్నికల ప్రచారంలో ఇన్చార్జి పూజల హరికృష్ణ ఆధ్వర్యంలో రోడ్ షో కార్నర్ మీటింగ్ ను మెదక్ ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ తో కలిసి రాష్ట్ర మంత్రి కొండా సురేఖ ప్రచారం నిర్వహించారు. ఈ కార్నర్ మీటింగ్ కు ప్రజలు భారీగా తరలి వచ్చారు. జనం చింతమడకకు చిల్లు పడిందన్నట్లుగా కార్నర్ మీటింగ్ లో ప్రజలు పాల్గొన్నారని మంత్రి సురేఖ అన్నారు. సిద్దిపేట నియోజకవర్గం పూల్లూరు మండల కేంద్రంలో మెదక్ ఎంపీ అభ్యర్థి నీలం మధు చేపట్టిన ప్రచారానికి జన ప్రభంజనంగా కదలి వచ్చారు. పూల్లూరు మండల కేంద్రానికి రాష్ట్ర మంత్రి కొండ సురేఖతో కలిసి చేరుకున్న ఎంపీ అభ్యర్థి నీలం మధుకు ఇన్చార్జి పూజల హరికృష్ణ ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. రోడ్ షోలో మంత్రి కొండా సురేఖతో కలిసి ఎంపీ అభ్యర్థి నీలం మధు అభివాదం చేస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తాడూరి శ్రీనివాస్, గూడూరు శ్రీనివాస్ గౌడ్, గాడిపెల్లి శ్రీనివాస్, గంప మహేందర్, కనకయ్య గౌడ్, రాములు, అంజయ్య, వెంకన్న, పుల్లూరు రాములు తదితరులు పాల్గొన్నారు.

చింతమడకకు చిల్లు పడింది

మాజీ సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు స్వగ్రామం చింతమడకకు చిల్లు పడిందని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి, మెదక్ పార్లమెంట్ ఇన్చార్జి కొండా సురేఖ అన్నారు. సిద్దిపేట మండలం పూల్లూరు కార్నర్ మీటింగ్‌లో మంత్రి సురేఖ మాట్లాడుతూ.. చింతమడక గ్రామం నుంచి కాంగ్రెస్ లో చేరారంటేనే పార్టీపై అభిమానం, బీఆర్ఎస్ పై ఎంత వ్యతిరేకత ఉందో అర్థం చేసుకోవచ్చని తెలిపారు. వచ్చే సర్పంచ్ ఎన్నికలలో చింతమడకలో కాంగ్రెస్ జెండా ఎగురవేసి, సర్పంచ్ ను గెలిపించుకునే కార్యక్రమం చేపడతామని ఆమె స్పష్టం చేశారు. ఇవాళ కెసిఆర్ బిజెపి వాళ్ళతో కుమ్మక్కై, కూతురు కవితను కాపాడుకోవడానికి ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. ఇక్కడి ప్రజానీకాన్ని తన పెన్నుతో ఇబ్బంది పెట్టిన అభ్యర్థి వెంకటరామిరెడ్డిని ఓటు ద్వారా బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. స్వర్గీయ ఇందిరాగాంధీ ప్రాతినిధ్యం వహించిన ఎంపీ స్థానం నుంచి యువనేత నీలం మధుకు అవకాశం వచ్చిందని, పేదింటి బిడ్డ నీలం మధును ఆశీర్వదించి పార్లమెంటు పంపించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ఎంపీ అభ్యర్థి నీలం మధు మాట్లాడుతూ.. గత పదేళ్లు అధికారంలో ఉన్న బిజెపి, బీఆర్ఎస్ పాలకులు పేదలకు చేసింది ఏమీ లేదని మెదక్ ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ అన్నారు. పూల్లూరు కార్నర్ మీటింగ్ లో నీలం మధు ప్రసంగించారు. యువతకు ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని నమ్మ పలికిన కేంద్ర సర్కారు వాటిని భర్తీ చేయలేదని విమర్శించారు. కేంద్రంలో ఇండియా కూటమి అధికారంలోకి రాబోతుందని, తద్వారా పేద వర్గాల కు మేలు జరగనుందన్నారు. స్వర్గీయ ఇందిరా గాంధీ పోటీ చేసిన గడ్డపై నుంచి తనకు అవకాశం వచ్చిందని, ఎంపీ అభ్యర్థిగా తనను గెలిపిస్తే నియోజకవర్గానికి అందుబాటులో ఉండి సేవ చేస్తానని మధు ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.

ప్రజల అభివృద్ధి కాంగ్రెస్ లక్ష్యం

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కీసర

టైమ్స్ ఆఫ్ వార్త మోతె

కోదాడ మోతె ప్రజల అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసే గెలిపించాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి అన్నారు శుక్రవారం మండల కేంద్రం తో పాటు పలు గ్రామాల లో నల్లగొండ పార్ల మెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుందూరు రఘు వీర్ రెడ్డి గెలుపు కోసం ప్రతి ఒక్కరు సహకరించి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ని గెలిపించి అభివృద్ధి కి బాటలు వేసుకోవాలని కోరారు గతం లో మోసపూరిత హామీలు ఇచ్చి కనీసం ఉండటానికి ఇల్లుకుడా ఇవ్వని వారికి నేడు ఓటు తో సమాధానం చెప్పాలని కోరారు ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నీ గెలిపించడం తో ప్రతి అభివృద్ధి పనులు మనమే చేసుకునే అవకాశం ఉంటుందని చెప్పారు ఈ కార్యక్రమం లో జడ్పీటిసి పందిళ్ళ పల్లి పుల్లారావు యం పి పి ముప్పానీ ఆశ కాంగ్రెస్ సీనియర్ నాయకులు మైనం పాటి గుర్వా రెడ్డి నూకల మధు సుధన్ రెడ్డి సామ రామ్ రెడ్డి సామ చిన వెంకట్ రెడ్డి కిసాన్ సెల్ రాష్ట్ర కో ఆర్డినేటర్ ముదిరెడ్డి మధు సుధన్ రెడ్డి బొక్క ఉపేందర్ రెడ్డి బొక్క వీరా రెడ్డి ఐయిత బోయిన వెంకన్న బొడ్డు సాలయ్య నర్సయ్య బొల్లం నారాయణ కనకయ్య నాగయ్య ఫరీద్ జాని యేసు వెంకన్న తదితరులు పాల్గొన్నారు

క్యామ మల్లేష్ యాదవ్ గెలుపు ఖాయం

పుట్టపాక బిఆర్ఎస్ యువజన విభాగ అధ్యక్షుడు బయ్య రమేష్

టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం

సంస్థాన్ నారాయణపురం బిఆర్ఎస్ పార్టీ భవనగిరి పార్లమెంట్ అభ్యర్థి క్షేమ మల్లేష్ యాదవ్ గెలుపు దాదాపు ఖాయమైందని పుట్టపాక బి ఆర్ ఎస్ యువజన విభాగ అధ్యక్షుడు బయ్య రమేష్ అన్నారు కాంగ్రెస్ బిజెపి అభ్యర్థులు క్యామ మల్లేష్ యాదవ్ కు కనీసం పోటీ ఇచ్చే పరిస్థితిలో కూడా లేరన్నారు మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో క్యామ మల్లేష్ యాదవ్ ఎంపీగా గెలిచి పార్లమెంటులో అడుగుపెట్టడం ధీమా వ్యక్తం చేశారు రికార్డ్ స్థాయిలో మెజార్టీతో భువనగిరి గడ్డమీద బిఆర్ఎస్ జెండా ఎగరవేయడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు కారు గుర్తుకే ఓటు వేసి భువనగిరి ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేష్ యాదవ్ అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు

రాష్ట్రీయ ఏక్తా మంచ్ జిల్లా అధ్యక్షునిగా సలేంద్ర శ్రీనివాస్

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

డాక్టర్ అంబేద్కర్ రాష్ట్రీయ ఏక్తా మంచ్ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంఘం జిల్లా అధ్యక్షునిగా సలేంద్ర శ్రీనివాస్ నియమితులయ్యారు. ఈమేరకు శ్రీనివాస్ కు శుక్రవారం నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి, జాతీయ మాలల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు కరణం కిషన్ మాట్లాడుతూ, మతతత్వ, కులతత్వ పార్టీ అయినా బిజెపి పార్టీని ఈ ఎన్నికల్లో ఓడించాలని పిలుపునిచ్చారు. భారత రాజ్యాంగపై ఆరోపణ చేస్తే చూస్తూ ఊరుకోబోమని తెలిపారు. జరగనున్న ఎన్నికల్లో పెద్దపల్లి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణకు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి, బీఆర్ఎస్ లకు ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని కోరారు. అనంతరం జిల్లా అధ్యక్షుడు సలేంద్ర శ్రీనివాస్ మాట్లాడుతూ, తనపై నమ్మకంతో జిల్లా అధ్యక్షునిగా పదవీ బాధ్యతలు అందించిన సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి కరణం కిషన్ కు, జాతీయ, రాష్ట్ర కమిటీ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలో ఉన్నటువంటి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల ఐక్యతకు, సంఘం అభివృద్ధికి తోడ్పడుతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతీయ మాలల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు సిహెచ్ రాజ మల్లయ్య, నాయకులు పారయ్య, మన్నే రంగా, ఆవుల సుధీర్, నాగేశ్వరరావు, ఎంబి మోహన్, మహేష్, చల్ల పవన్ తదితరులు పాల్గొన్నారు.

మద్ది రాంచందర్ కు ఘన నివాళులు

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

ఆదివాసి నాయక్ పోడ్ సేవా సంఘం వ్యవస్థాపకుడు, దివంగత మద్ది రాంచందర్ వర్ధంతి సందర్భంగా ఆదివాసి నాయక్ పోడ్ సేవా సంఘం ఆద్వర్యంలో శుక్రవారం పట్టణంలోని పాత బస్టాండ్ లోని ఆయన విగ్రహానికి సంఘం నాయకులు పూలమాలలు వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. ఈకార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు పెద్ది భార్గవ్, రాష్ట్ర నాయకులు మేసినేని రాజన్న, కొమ్ముల బాపు, గంజి రాజన్న, రాజేశ్వరి, జిల్లా నాయకులు బైర్నేని లక్ష్మణ్, లొడం రాజ్ కుమార్, గుండం రాజేష్, బద్ది శ్రీనివాస్, రెడ్డి లక్ష్మణ్, భూమేష్, బద్ది చిన్నయ్య, తులసీ రాం, కూన అర్జున్, భీం సేన్, అశోక్, మండల నాయకులు పల్ల దేవికి, ప్రదీప్, పృధ్వీ, ఉద్యోగ సంఘం నాయకులు రొడ్డ గోపాల్, శ్రీలేఖ, ఆలయ కమిటీ నాయకులు రమేష్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించండి

పెద్దపల్లి ఎంపీగా గడ్డం వంశీకృష్ణ కు ఓటు వేయండి

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

బొగ్గు గనులను, కార్మిక చట్టాలను, దేశ రాజ్యాంగాన్ని కాపాడుకోవాలంటే జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) నాయకులు పిలుపునిచ్చారు. పట్టణంలోని ఏఐటీయూసీ కార్యాలయంలో గురువారం యూనియన్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మందమర్రి, బెల్లంపల్లి బ్రాంచ్ నాయకులు, పిట్ కార్యదర్శులు, మైన్, సేఫ్టీ కమిటీ సభ్యులు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ, దాగం మల్లేష్, ఉపాధ్యక్షుడు భీమనాథుని సుదర్శన్, సహాయ కార్యదర్శి సోమశిట్టి రాజేశం, తిరుపతి గౌడ్, జాయింట్ కార్యదర్శి కంది శ్రీనివాస్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మే 13న పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ ఇండియా కూటమి అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ హస్తం గుర్తుకు సింగరేణి కార్మికులు ఓటు వేసి, అఖండ మెజార్టీ తో గెలిపించాలని పిలుపునిచ్చారు. బిజెపి ప్రభుత్వం దేశంలో మతోన్మాదాన్ని రెచ్చగొట్టి, ఓట్లు దండుకోవాలని చూస్తుందని,ఈ ఎన్నికల్లో బీజేపీ ఓడించి, ప్రభుత్వ రంగ పరిశ్రమలను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు గాండ్ల సంపత్, మీనుగు లక్ష్మీనారాయణ, సిహెచ్పి శర్మ, రాజేష్ యాదవ్, కలువల శ్రీనివాస్, పెద్దపల్లి బానయ్య, టేకుమట్ల తిరుపతి, పారుపల్లి రాజేష్, ఆంథోనీ దినేష్ తదితరులు పాల్గొన్నారు.

మహాత్మా బసవేశ్వర జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించిన

మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

టైమ్స్ ఆఫ్ వార్త మెదక్ జిల్లా ప్రతినిధి

సమాజంలో కుల వ్యవస్థను, వర్ణ భేదాలను, లింగ వివక్షతను సమూలంగా వ్యతిరేకించిన అభ్యుదయ వాది. బసవేశ్వరుడు అని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ కొనియాడారు శుక్రవారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో అక్షయతృతీయ సందర్భంగా జిల్లా వెనుక బడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో మహాత్మ బసవేశ్వర జయంతి కార్యక్రమాన్ని సంబంధిత అధికారులతో కలిసి రాహుల్ రాజ్ హాజరై బసవేశ్వరుని చిత్ర పటానికి పూలమాలాలంకరణ చేసి, ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ బసవేశ్వరుడు (1134%-%1196) హైందవ మతాన్ని సంస్కరించిన ప్రముఖులలో ఒకరని. ఆయన సమాజంలో కుల,వర్ణ, లింగ బేధాలు లేవని, అందరం సమానమేనని సుమారు గత ఎనిమిది వందల సంవత్సరాల క్రితమే చాటి చెప్పారు. అందుకనే బసవేశ్వరుడిని బసవన్న, బసవుడు, విశ్వగురు అని పిలుస్తారు. అని వివరించారు ఈ కార్యక్రమంలో జిల్లా వెనుక బడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి మంగా నాగరాజ్ గౌడ్, కార్యాలయ సిబ్బంది శ్రీనివాస్, లవన్, భానుప్రకాష్, సిద్దిరాములు, చైతా,వసతి గృహ సంక్షేమ అధికారులు మనోహర్, సుధాకర్ రెడ్డి, ప్రణయ్, మహేందర్ రెడ్డి, నవీన్, ఉమా తదితరులు పాల్గొన్నారు.

చల్మెడ గ్రామంలో కాంగ్రెస్ నాయకుల ఇంటింటి ప్రచారం

టైమ్స్ ఆఫ్ వార్త మెదక్ జిల్లా ప్రతినిధి నిజాంపేట్

మెదక్ జిల్లా నిజాంపేట మండలం చల్మెడ గ్రామంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు చెప్పట ముత్యం రెడ్డి గారి ఆదేశాల మేరకు చల్మడ గ్రామంలో భారీ ఎత్తున ప్రచార కార్యక్రమం మొదలుపెట్టారు. ఇంటింటికి గడపగడపకు తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ తోటే బడుగు బలహీన వర్గాలకు సమన్యం జరుగుతుందని కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్నటువంటి అభివృద్ధి పథకాలను చూసి మెదక్ ఎంపీ నీల మధు కు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ సర్పంచ్ నరసింహారెడ్డి, మాజీ ఉపసర్పంచ్ తుమ్మల రమేష్, సీనియర్ నాయకులు బాజా రమేష్, బాజ నాగరాజు, ఆకుల సిద్ధ రాములు, పల్లె బుచ్చయ్య, రాగుల రామస్వామి, బ్యాగరి రాజయ్య, డప్పు ఎల్లం, డప్పు బాబు, పల్లె ఎల్లం, బైండ్ల మురళి, రాజు, ఆకుల ఎల్లం, కోతి రాములు,బ్యాగరీ ప్రశాంత్,, బ్యాగరి తిమ్మయ్య, దేవుని మల్లేశం, బొమ్మన నర్సింలు, బొమ్మ ఎల్లయ్య, వార్డు మెంబర్లు భారీ ఎత్తుగా పాల్గొన్నారు

నిజాంపేట మండల కేంద్రంలో మాజీ పద్మాదేవేందర్ రెడ్డి ప్రచారం

టైమ్స్ ఆఫ్ వార్త మెదక్ జిల్లా ప్రతినిధి నిజాంపేట్

మెదక్ జిల్లా నిజాంపేట మండలం కేంద్రంలో బి ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి ఇంటింటి ప్రచారం చేపట్టారు. అసత్య ప్రచారాలతో అబద్ధపు హామీలతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని అధికారంలోకి వచ్చి ఐదు నెలలు కావస్తున్న కాంగ్రెస్ పార్టీ చేసింది ఏమి లేదని అభివృద్ధి శూన్యమని ఆమె అన్నారు. కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పాలంటే కాంగ్రెస్ ఇచ్చిన హామీలు నెరవేరాలంటే తప్పనిసరిగా బి ఆర్ ఎస్ అభ్యర్థి వెంకట్రాంరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఆమె ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అమలుకు నోచుకోని హామీలను ఇచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో సంక్షేమ పథకాలు కేసీఆర్ కే సాధ్యమన్నారు. అధికారంలోకి వచ్చిన ఐదు నెలల లోనే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల విశ్వాసం కోల్పోయిందని పార్లమెంటు ఎన్నికలలో కారు గుర్తుకు ఓటేసి బిఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించి కాంగ్రెస్కు బుద్ధి చెప్పాలన్నారు. రాముడు పేరుతో బిజెపి ఓట్లను దండుకోవాలని చూస్తుందని అన్నారు. గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ బిఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించాలని కోరారు

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శనివారం, 11-05-2024

సునీతమ్మ ను గెలిపిదాం..హస్తానికి ఓటేద్దాం..

పాట ఆవిష్కరించిన పార్లమెంటు అభ్యర్థి పట్నం సునీత రెడ్డి... బచ్చు రాజా గ్రేటర్ హైదరాబాద్ కాపు సంఘం అధ్యక్షులు..

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

నాపై అభిమానం తో పాట రాయించిన మా సోదరుడు బచ్చు రాజా కి కృతజ్ఞతలు తెలియజేస్తునాన్ను అని మేడ్చల్ మల్కాజిగిరి పార్లమెంటు అభ్యర్థి పట్నం సునీత రెడ్డి అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కొంపల్లి కేవిఆర్ కన్వెన్షన్ లో ఏర్పాటు చేసిన సమావేశం లో మేడ్చల్ మల్కాజిగిరి కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.సమావేశం అనంతరం కూకట్ పల్లి కాంగ్రెస్ నాయకులు గ్రేటర్ హైదరాబాద్ కాపు సంఘం అధ్యక్షులు బచ్చు రాజా అభ్యర్థి సునీత రెడ్డి పై పాడించిన పాటను సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి,కత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతి రెడ్డి, కాంటెస్టెడ్ ఎమ్మెల్యే కొలను హన్మంత్ రెడ్డి,సీనియర్ నాయకులు మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ లతో కలిసి ఆమె ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎంతో అభిమానంతో పాటను పాడించడం ఎంతో సంతోషంగా ఉంది ఆ పాట వింటుంటే నాకు ఉత్సాహం గా ఉంది.ప్రతి ఒక్కరు నాపై చేపిస్తున్న ప్రేమ ఆప్యాయత అభిమాన్నాని ఎన్నడూ మరువలేనని అన్నారు. మేడ్చల్ పార్లమెంట్ అభ్యర్థి గా గెలిపించండి ఉంటానని అన్నారు.ఈ కార్యక్రమం లో బచ్చు చందు,సునీల్ కుమార్ (మామ),కూన రాము గౌడ్,సిహెచ్ నగేష్ గౌడ్,కొండపల్లి నాగరాజు,కార్తీక్,సాయి(లడ్డు),మనిగౌడ్,అరవింద్,వెంక టేశ్వర గౌడ్,నవణీత్ చౌదరి,మనోజ్,శ్యామ్ బాబు పాల్గొన్నారు....

రామాయంపేట పట్టణంలో బిజెపి ప్రచారం

బిజెపి సీనియర్ నాయకుడు శంకర్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రచారం

టైమ్స్ ఆఫ్ వార్త మెదక్ జిల్లా ప్రతినిధి రామయంపేట్

మెదక్ జిల్లా రామయంపేట్ మండలంలో 13వ తేదీ నాడు జరిగే ఎన్నికల్లో మెదక్ పార్లమెంట్ మన అభ్యర్థి మాధవనేని .రఘునందన్ రావు గారికి ఓటు వేసి గెలిపించాలని ఇంటింటికీ తిరిగి ప్రచారం చేయటం జరిగింది. ఈ సందర్భంగా సీనియర్ నాయకుడు శంకర్ గౌడ్ మాట్లాడుతూ యువతరం మేలుకోవాలని ఇప్పటికే దేశం మొత్తం నరేంద్ర మోడీ గారి నామస్మరణం మారుమోగుతుందని బిజెపి ప్రభుత్వం వస్తేనే బాహుబలిహీన వర్గాలకు సమన్యాయం జరుగుతుందని ఈసారి కేంద్రంలో నరేంద్ర మోడీ గారికి 400 సీట్లు కచ్చితంగా వస్తాయని మెదక్ లో మెదక్ ఎంపీ రఘునందన్ రావు గారిని కచ్చితంగా గెలిపించుకొని తీరుతామని రఘు అన్న గెలుపును ఎవరు ఆపలేరని తెలిపారు

బి జె పి మెదక్ పట్టణం లో ప్రచారం

ముఖ్యఅతిథిగా పాల్గొన్న నియోజకవర్గ ఇన్చార్జి . జెడ్పిటిసి పంజా విజయ్ కుమార్

టైమ్స్ ఆఫ్ వార్త మెదక్ జిల్లా ప్రతినిధి

మెదక్ జిల్లా పట్టణ కేంద్రంలో నిజాంపేట్ జడ్పీటీసి , మెదక్ నియోజక వర్గం ఇన్చార్జి పంజ. విజయ్ కుమార్ గారు బస్ స్టాండ్ సర్కిల్ వద్ద వ్యాపారస్తులు, హోటల్స్ వద్ద షాప్ ల లో బి జె పి మెదక్ ఎంపీ అభ్యర్థి మాధవనేని రఘునందన్ రావు గారి కి ఓటు వేసి గెలిపించాలి, మెదక్ అభివృద్ధి జరగాలంటే అది బీజేపీ తోనే సాధ్యం అని ఓటర్ల తో ఓట్లు అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో బి జె పి సీనియర్ నాయకులు ముక్క సుధాకర్, లోకేష్, రాజు, ఆకుల. రాము నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పంజా విజయ్ కుమార్ గారు మాట్లాడుతూ జిల్లా కేంద్ర పట్టణంలో ఎవరిని పలకరించిన ఏ వాడలో తిరిగినా నరేంద్ర మోడీ గారి కే ఓటు వేసి మెదక్ ఎంపీ రఘునందన్ రావు గారిని భారీ మెజారిటీతో గెలిపించుకొని తీరుతామని గడపగడపకు తిరుగుతుంటే భరోసా ఇస్తున్నారని యువత కు ఉపాధి హామీ ఉద్యోగ అవకాశాలు రావాలంటే కేంద్రంలో నరేంద్ర మోడీ ఉండాలని నరేంద్ర మోడీ గారి నాయకత్వంలో రఘునందన్ రావు ముందు కదులుతున్నామని మన ఫైర్ బ్రాండ్ అయినా రఘునందన్ రావు ను భారీ మెజారిటీతో గెలిపించుకోబోతున్నామని తెలిపారు

మల్కాజ్గిరి నియోజకవర్గంలో ఈటల రాజేందర్ విజయం ఖాయం...

వడ్డేపల్లి రాజేశ్వర్ రావు... దేశ ప్రజలంతా బీజేపీతోనే ఉన్నారు... రాజేశ్వర్ రావు

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

కూకట్ పల్లి నియోజకవర్గంలోని శుక్రవారం ఫతేనగర్ డివిజన్ లో మల్కాజిగిరి పార్లమెంట్ బిజెపి ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్ ఎన్నికల ప్రచారంలో భాగంగా నిర్వహించిన ఇంటింటి ప్రచార కార్యక్రమంలో ముఖ్య అతిథి ఈటల రాజేందర్ తో కలిసి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ ప్రజలంతా బీజేపీతోనే ఉన్నారని అన్నారు. దేశ అభివృద్ధిని చూసి ప్రజలంతా బీజేపీ పార్టీకే మద్దతు తెలుపుతున్నారని అన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గంలోని అన్ని డివిజన్లలో ప్రజలంతా ఉద్యమవీరుడు ఈటల రాజేందర్ కి మద్దతు తెలుపుతున్నారని అన్నారు. ఈటల రాజేందర్ గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, డివిజన్ స్థాయి నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు...

బీజేవైఎం పట్టణ అధ్యక్షుని ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ

ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా బీజేవైఎం అధ్యక్షుడు సతీష్ పటేల్

టైమ్స్ ఆఫ్ వార్త మెదక్ జిల్లా ప్రతినిధి రామయంపేట్

మెదక్ అసెంబ్లీ రామయంపేట మున్సిపాలిటీ లో బీజేవైఎం పట్టణ అధ్యక్షులు కన్నయ్య ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ తో ప్రచారాం చేయడం జరిగింది ఈ కార్యక్రమనికి ముఖ్యఅతిథిగా బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు సతీష్ పటేల్ పాల్గొని దేశంలో బిజెపి 400 సీట్లు గెలుస్తుందని అందులో మెదక్ పార్లమెంట్ కచ్చితంగా ఉంటుందని, మెదక్ ప్రజలంతా బిజెపి వైపే ఉన్నారని,కాంగ్రెస్ పార్టీ లని ప్రజలు నమ్మట్లేదు అని గారి మాటలు సోయిలేని తాగుబోతు మాటలని రేవంత్ రెడ్డి అయోధ్య అక్షంతలని రేషన్ షాప్ బియ్యమని అవమానించడం, అద్దంకి దయాకార్ రాముడిని సీతని హేళన చేయడం హిందూ మతాన్ని అవమానించడం బాధాకరమైన విషయమని అన్ని మతాలను సమానంగా చూడాలని హెచ్చరించడం జరిగింది రఘునందన్ రావు గారి గెలుపు ఖాయమైందని మోడీ గారు మూడవసారి ప్రధానమంత్రి అవుతారని బీజేపీ తోనే మెదక్ అభివృద్ధి చెందుతుందని తెలపడం జరిగింది ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షులు భాను గారు జిల్లా బీజేవైఎం అధికారప్రతినిధి నర్సింగ్ గారు, లీగల్ సెల్ కొకన్వీనర్ సతీష్ గారు, జిల్లా కార్యవర్గ సభ్యులు సతీష్ గారు,బీజేవైఎం పాల్గొన్నరు

మాలోత్ కవితమ్మతోనే అభివృద్ధి..!

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి

చిన్న గూడూరు మండల కేంద్రంలో మహబూబాబాదుజిల్లా పార్లమెంటు అభ్యర్థి శ్రీమతి మాలోతు కవితమ్మ గెలుపునకై కృషి చేస్తూ టిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి ధారాసింగ్ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించడం జరిగింది.చిన్నగూడూరు మండల మహిళా అధ్యక్షురాలు నిరూపమ , చిన్న గూడూరు మాజీ సర్పంచ్ కొమ్ము మల్లయ్య, పార్టీ అధ్యక్షుడు గండి ఉప్పలయ్య , వ్యవసాయ మాజీ డైరెక్టర్ పిల్లి శ్రీరాములు, గంగరబోయిన యాదగిరి, మొగిలి రామచంద్ర, చేపూరి నాగరాజు, చిత్తారి వెంకన్న, కొమ్ము అనిల్. కొమ్ము రమేష్, భద్రయ్య, ముత్తయ్య మంచాల గౌరీశంకర్ , చిన్న గూడూరు గ్రామ సోషల్ మీడియా అధ్యక్షులు మారసాని శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

క్రీడలను జీవితంలో భాగంగా ఎంచుకోవాలి

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

విద్యార్థులు తమ జీవితంలో భాగంగా క్రీడలను ఎంచుకోవాలని జిల్లా జడ్పీ చైర్ పర్సన్ నల్లాల భాగ్యలక్ష్మి తెలిపారు. శుక్రవారం పట్టణంలోని బురదగూడెం లిటిల్ ఫ్లవర్స్ ఉన్నత పాఠశాలలో జిల్లా చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎస్ఆర్ఆర్ ఓపెన్ టు ఆల్ అండర్ -7, 17 జిల్లా సెలక్షన్ టోర్నమెంట్ కు ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఆమెను శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ, చదరంగం ఆట మెదడు కు పదును పెట్టే ఆట అని, పిల్లలకు చాలా ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. తల్లిదండ్రులు వారి పిల్లలను ఆటలు వైపు మలుచుకునేలా చూడాలన్నారు. పట్టణంలో జాతీయ స్థాయిలో చదరంగం పోటీలను నిర్వహించేలా అభినందనీయమని పాఠశాల యాజమాన్యాన్ని, నిర్వాహకులను అభినందించారు. రాష్ట్రస్థాయి చదరంగం పోటీలు స్థానికంగా నిర్వహిస్తే, తమ వంతు సహాయ సహకారాలు అందజేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఉపాధ్యక్షుడు వజీర్ సుల్తాన్, శోభన్ రావు, ఎస్ కౌసల్య, బిఆర్ఎస్ నాయకుడు కొంగల తిరుపతిరెడ్డి, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా చెస్ అభివృద్ధి కమిటీ చైర్మన్ ఈగ కనకయ్య, పాఠశాల చైర్మన్ దామెర్ల సిద్దయ్య, చీఫ్ ఆర్బిటర్ అంబాలా కల్పన, పిఈటి కుమార్ అశోక్, చెస్ అసోసియేషన్ ఆసిఫాబాద్ జిల్లా జాయింట్ కార్యదర్శి ఎం రవీందర్, శృతి పాల్గొన్నారు.

జాతీయ కాంగ్రెస్ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గేకు స్వాగతం

పలుకుతున్న రాష్ట్ర సేవాదళ్ నాయకులు

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి



భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి విజయం కోరుతూ నకిరేకల్ లో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ జన జాతర సభ కు జాతీయ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే విచ్చేసిన సందర్భంగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ జనరల్ సెక్రెటరీ సద్గుణ రావు, రాష్ట్ర కార్యదర్శి పిట్టల బాలరాజ్ నరసింహ గూడూరు మధు సాగర్ రెడ్డి ఎండి వాజిద్, శ్రీనివాస్ మిర్యాలగూడ ఇంచార్జ్ బొగ్గుల ప్రమీల లు ఘనంగా స్వాగ తం పలికారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నో త్యాగాలు చేసిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే పేద ప్రజలకు న్యాయం జరుగుతుందని ఖర్గే తెలిపారు 10సంవత్సరాల బిజెపి ప్రభుత్వంలో పేదలు విధమైన లబ్ధి పొందలే కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో రాగానే మహిళలకు బస్సు ఫ్రీ ఉచితం 200 యూనిట్లు కరెంటు బిల్లు ఉచితం గ్యాస్ 500 రూపాయలు అలాగే రుణమాఫీ రేవంత్ రెడ్డి నాయకత్వంలో ముఖ్యమంత్రి ఆదేశాలతో రుణమాఫీ జరుగుతది. ఎన్నికల కోడ్ తర్వాత ఒక్కొక్కటి పథకాల అమలు జరుగుతాయని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల్ కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు కొరకు కష్టప డి గెలిపించుకుందాం మన ప్రియతమ నాయకులు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క,రాష్ట్ర మంత్రివర్యులు కోమటి రెడ్డి వెంకటరెడ్డి , కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి,భువనగిరి ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి, మాజీ మంత్రి జాన రెడ్డి ,భువనగిరి డిసిసి అధ్యక్షులు అన్నం సంజీవరెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం జేవీ రెడ్డి, మందుల సామెల్, ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బిర్లా ఐలయ్య, మిర్యాలగూడ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, ఇబ్రహీం పట్నం ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు ఆధ్వర్యంలో ఏఐసీసీ అధ్యక్షులకు ఘన స్వాగతం గాడ్ ఆఫ్ ఆనర్ సేవాదళ్ తరపున స్వీకరించారు.

దండకారణ్యంలో కాల్పుల మోత

ఛత్తీస్‌గఢ్ బీజాపూర్ జిల్లాలో శుక్రవారం భద్రత బలగాలతో జరిగిన ఎన్‌కౌంటర్‌లో కనీసం 12 మంది నక్సలైట్లు హతమైనట్లు ముఖ్యమంత్రి విష్ణు దేవ్ సాయి వెల్లడించారు. గంగలూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పిడియా గ్రామ సమీపంలోని అడవిలోకి నక్సల్ వ్యతిరేక చర్యలపై భద్రత సిబ్బంది వెళ్లినప్పుడు రెండు వర్గాల మధ్య ఎదురుకాల్పులు జరిగినట్లు పోలీసులు అంతకుముందు తెలిపారు. 'గంగలూర్ ప్రాంతంలో కాల్పుల పోరు ముగిసింది. మన భద్రత బలగాలు భారీ విజయం సాధించాయి. ఇంత వరకు 12 మంది నక్సలైట్ల మృతదేహాలు వెలికితీశారు' అని ముఖ్యమంత్రి విలేకరులతో చెప్పారు. ఆయన ఈ సందర్భంగా భద్రత బలగాలకు, సీనియర్ అధికారులకు అభినందనలు తెలియజేశారు. గడచిన ఒక నెలలో ఛత్తీస్‌గఢ్‌లో నక్సలైట్లకు వాటిల్లిన మూడవ భారీ నష్టం ఇది. ఏప్రిల్ 16న కాంకెర్ జిల్లాలో ఎన్‌కౌంటర్‌లో కనీసం 29 మంది నక్సలైట్లు హతమయ్యారు. ఏప్రిల్ 30న నారాయణ్‌పూర్, కాంకెర్ జిల్లాల సరిహద్దు పొడవునా భద్రత బలగాలతో జరిగిన ఎన్‌కౌంటర్‌లో పది మంది నక్సలైట్లు మరణించారు. రాష్ట్ర బస్తర్ ప్రాంతంలో వేర్వేరు ఎన్‌కౌంటర్లలో ఈ ఏడాది ఇంత వరకు 103 మంది నక్సలైట్లు హతమయ్యారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శనివారం, 11-05-2024

చేవెళ్ల బిజెపి పార్లమెంటు అభ్యర్థి కొండ విశ్వేశ్వర్ రెడ్డికి

లక్ష మెజార్టీతో గెలుపొందడం ఖాయం...మనోజ్ కుమార్

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

చేవెళ్ల పార్లమెంట్ బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి లక్ష మెజారిటీతో విజయం సాధించడం ఖాయమని శేర్లింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్ జనరల్ సెక్రెటరీ మనోజ్ కుమార్ ఆశాభావం వ్యక్తం చేశారు. వివేకానంద నగర్ డివిజన్లో కొండా విశ్వేశ్వర్ రెడ్డి కి మద్దతుగా బైక్ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ లో మనోజ్ కుమార్ కొండా విశ్వేశ్వర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. వివేకానంద నగర్ డివిజన్ జనరల్ సెక్రెటరీ మనోజ్ కుమార్ మాట్లాడుతూ భారత ప్రధాని నరేంద్ర మోడీ సారథ్యంలో భారతదేశ స్థితి గతి మారిపోయిందన్నారు. ప్రపంచ దేశాలలో భారతదేశం అగ్రగామిగా నిలిచింది రాబోవు కాలంలో దేశం మరింత శక్తివంతంగా సురక్షితంగా ఆర్థికంగా ఎదగాలంటే మరొకసారి దేశంలో భారతీయ జనతా పార్టీ నరేంద్ర మోడీ ప్రధానిగా ఉండాలని యావత్ భారతీయులు ముక్తకంఠంతో కోరుకుంటున్నారని తెలిపారు. శుక్రవారం శేర్లింగంపల్లి నియోజకవర్గం పరిధిలో వివేకానంద నగర్ దీనబంధు కాలనీ ఆల్విన్ కాలనీ లో చేవెళ్ల బిజెపి పార్టీ పార్లమెంట్ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ నరేష్, శేర్లింగంపల్లి నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ ఇన్చార్జ్, కంటెస్టెంట్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ నరేష్ మాట్లాడుతూ నరేంద్ర మోడీని ఓడించాలని దుష్ట శక్తులు అన్ని కలిసి బూటకపు కూటమిగా ఏర్పడి దేశ ప్రజలకు మోసపూరితమైన హామీలు ఇచ్చి ఎలాగైనా గెలవాలని కుట్రలు పన్నుతున్నారు ప్రజలు గమనించి ఇలాంటి దుష్టశక్తులకు దూరంగా ఉండి ఈ నెల 13వ తారీఖున పార్లమెంట్ ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి అఖండ మెజారిటీతో బీ జె పి పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో శేర్లింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్ అధ్యక్షుడు నర్సింగ్ రావు, అజయ్ కుమార్ (అజ్జు)భాగ్యలక్ష్మి, సతీష్ కుమార్, ప్రవీణ్ కుమార్, నాగార్జున, శంకర్, ముత్యాలు, సాయికిరణ్, కళ్యాణ్ కుమార్, జగదీష్ కుమార్, కిషోర్, బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు...

ఆర్ కృష్ణయ్య పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం..

ఆర్ కృష్ణయ్య పై దాడిని నిరసిస్తూ కూకట్పల్లి వై జంక్షన్ లో రాష్ట్ర బీసీ నాయకులు, ఎమ్మార్పీఎస్ నాయకుల నల్ల బ్యాడ్జి లతో నిరసన....

బీసీ జర్నలిస్ట్ ఫోరం అధ్యక్షులు తెల్ల హరికృష్ణ

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

బీసీల ఆరాధ్య దైవం, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, అలు పెరుగని ఉద్యమ కిరీటం, బీసీల గుండెచప్పుడు, తన జీవితాన్ని బీసీలకు అంకితం చేసిన మహా యోధుడు టైగర్ ఆర్ కృష్ణయ్య పైన గురువారం రోజు రాత్రి కాళహస్తిలో జరిగిన దాడికి మేమందరం ఖండిస్తున్నాము, దాడి చేసిన వాడినీ ఆ దాడి చేపించిన వారి పైన కఠిన చర్యలు తీసుకోవాలని మేము తీవ్రంగా ఖండిస్తూ కూకట్పల్లి వై జంక్షన్ లో అంబేద్కర్ విగ్రహం దగ్గర మేడ్చల్ జిల్లా బీసీ సంఘం, బీసీ జర్నలిస్ట్ ఫోరం అధ్యక్షులు తెల్ల హరికృష్ణ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు, ఈ కార్యక్రమానికి జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం పృథ్వీ గౌడ్, తెలంగాణ బీసీ వికాస్ సమితి రాష్ట్ర అధ్యక్షులు బాశెట్టి నర్సింగ్ రావు, తెలంగాణ యూత్ ఫోర్స్ రాష్ట్ర అధ్యక్షులు బింగి రాములు, మేడ్చల్ జిల్లా ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు డోలక్ నర్సింగరావు, సీనియర్ పాత్రికేయులు లాజర్ ఎమ్మార్పీఎస్, బీసీ సీనియర్ నాయకులు కమలాకర్, సదానంద్ గౌడ్, జోరాపురి అశోక్, కుమార్ తదితరులు పాల్గొని నిరసన కార్యక్రమాన్ని నల్ల బ్యాడ్జి లు ధరించి నిర్వహించారు....

గ్రామైక్య సంఘాల నిర్వహణ బాధ్యత లీడర్లదే

శాసనాత్మక ఆడిట్ తోనే లావాదేవీల్లో పారదర్శకత

పుస్తక నిర్వహణలో దిద్దుబాటులకు చర్యలు తప్పవు

టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా:

గ్రామైక్య సంఘాల నిర్వహణ బాధ్యత వివో ప్రతినిధులదేనని బ్యాంకు లింకేజీ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ అనిత సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలో సెర్ప్ కార్యాలయంలో వివో ప్రతినిధులకు నెలసరి సమీక్షా సమావేశం, గ్రామైక్య సంఘాల శాసనాత్మక ఆడిట్ వేర్వేరుగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల సమైక్య అధ్యక్షురాలు అరుణతో కలిసి డిపిఏం మాట్లాడారు. ఆడిట్లో తప్పిదాలు వివో ఆడిట్లో ఎలాంటి తప్పిదాలు జరిగినా, పుస్తక నిర్వహణలో దిద్దుబాటులు ఉన్న సంబంధిత వివో ఏలపై శాఖ పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. సీసీల సమన్వయ సహకారంతో వివో ప్రతినిధులు వివోలు స్వయం సహాయక సంఘాలను బలోపేతం చేయుటకు కృషి చేయాలని కోరారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను గడువులు పూర్తిచేయాలని సూచించారు. ఈ సమావేశంలో వంశీకృష్ణ చార్టెడ్ అకౌంటెంట్ కో వరంగల్ వారిచే మండలంలోని అన్ని గ్రామాల వివోల ఆడిట్ పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. అనంతరం బదిలీపై కేరళకు వెళుతున్న ఎస్వీఈపి మెంటర్ రవీంద్రాను ఎమ్మెస్ ప్రతినిధులు, ఏపిఎంలు, సీసీలు శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం వేణు, అశోక్, మండల సమైక్య అధ్యక్ష, కార్యదర్శులు అరుణ, సునీత, సీసీలు కొమురయ్య, రమేష్, స్వామి, అనిల్, ఆడిటర్ నవకాంత్, ప్రసాద్, పెండ్లి సంపత్, గ్రామాల వివో ప్రతినిధులు దాడి భవాని, కట్ట రజిత, బొమ్మెర పుశమ్మ, శ్రీలత, వివోఏలు తక్కలపల్లి శోభ, బిర్రు దయాకర్, రమ్య, స్రవంతి, అనిత తదితరులు పాల్గొన్నారు.

వెన్నుపోటు పొడిచిన వ్యక్తి కడియం శ్రీహరి

ఎమ్మెల్సీ మధుసూదనాచారి, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా:

బీఆర్ఎస్ లో అన్ని పదవులు అనుభవించి, వెన్నుపోటు పొడిచిన వ్యక్తి ఎమ్మెల్యే కడియం శ్రీహరి అని ఎమ్మెల్సీ మధుసూదనాచారి, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి డా.మారెపల్లి సుధీర్ బాబును గెలిపించాలని వర్ధన్నపేట లక్ష్మి గార్డెన్ లో, ఐనవోలులో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్యఅతిథిలుగా మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్రావు, ఎమ్మెల్సీ మధుసూదనాచారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మధుసూఏదనాచారి మాట్లాడుతూ... ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కల్లబొల్లి మాటలు చెబుతున్న కాంగ్రెస్ కు ప్రజలే బుద్ధి చెప్పాలన్నారు. ఓట్ల కోసం కాంగ్రెస్ పార్టీ అబద్ధాలు మాట్లాడి అధికారంలోకి వచ్చిందన్నారు. అధికారం లేకుంటే అరనిమిషం ఉండని వ్యక్తి అరూరి రమేష్ అని, ఈ ద్రోహులను ఈ ఎన్నికల్లో ఓడించి, ప్రజాస్వామ్యాన్ని బతికించాలన్నారు. మహిళలకు రూ.2500 ఇస్తానని హామీ ఇచ్చి మోసం చేశారు. వృద్ధులకు, వితంతులకు రూ.4000 పెన్షన్ ఇవ్వడం లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ మీద, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీద అతి తక్కువ వ్యవధిలోనే ప్రజలలో తీవ్ర వ్యతిరేకత వచ్చిందన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి కెసిఆర్ గత పది ఏళ్లలో ఇచ్చిన సంక్షేమ పథకాలు, అభివృద్ధినీ ప్రజలకు వివరించి మారేపల్లి సుధీర్ కుమార్ కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం సంవత్సర కాలంలోనే కూలిపోతుంది

మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ....రేవంత్ రెడ్డి ఎక్కువ రోజులు ముఖ్య మంత్రిగా కొనసాగడు. కాంగ్రెస్ ప్రభుత్వం సంవత్సర కాలంలోనే కూలిపోతుందన్నారు. కాంగ్రెస్ చెప్పిన మాయ మాటలను నమ్మి ప్రజలు ఓటు వేసి గెలిపించారని, చేసిన తప్పు సరిదిద్దుకునే సమయం వచ్చిందన్నారు. బీఆర్ఎస్ కార్యకర్తల జోలికి వస్తె కాంగ్రెస్ పార్టీ వాళ్ళను తరిమి కొడతామని, ప్రతి కార్యకర్తకు అండగా ఉంటాన్నన్నారు. కడియం శ్రీహరిని చదివించింది మా నాన్న, నేను ఒకసారి ఓడిపోతే కడియం శ్రీహరి నాపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నాడని, నన్ను ఓడించినందుకు పాలకుర్తి నియోజకవర్గ ప్రజలు చాలా భాద పడుతున్నారు. మొన్నటి వరకు పదవులు అనుభవించి అధికారం కోసం అడ్డదారులు తొక్కిన వారికి ఓటు వేయవద్దన్నారు. కడియం శ్రీహరి అసలు మాల, మాదిగలకు చెందిన వాడు కాదని, గతంలో నేటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో అన్ని రాజకీయ పార్టీలను ఏకం చేసి, నిజ నిర్ధారణ కమిటీ వేసి, తన కులంపై విచారణ జరపాలన్న వ్యక్తి సీఎం రేవంత్రెడ్డి ఇప్పుడు కడియం శ్రీహరి కూతురి కడియం కావ్యకు కాంగ్రెస్ పార్టీ టికెట్ ఎలా ఇస్తారన్నారు. రైతులకు రెండు లక్షల రుణ మాఫీ చేస్తామని మోసం చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం. వరి ధాన్యంకు బొనస్ రూ.500 ఇస్తామని ఇవ్వలేదు. మోస పూరిత హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీకి అనతి కాలంలోనే వ్యతిరేకత వచ్చిందని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. డాక్టర్ మారేపల్లి సుధీర్ కుమార్ మాట్లాడుతూ... మన గెలుపు తధ్యం మెజార్టీ కోసం వేచి చూడాలి. మీతో పాటు నేను ఒక కార్యకర్త వలే ఉంటాను. 2001 నుండి కెసిఆర్ తో ముఖ్య కార్యకర్తగా పార్టీలో విశ్వాసంతో పనిచేసాను అందుకే నాకు టికెట్ కేటాయించారని ఆయన అన్నారు. మహిళలకు రూ.2500 ఇస్తానని హామీ ఇచ్చి మోసం చేశారని, వృద్ధులకు, వితంతులకు రూ.4000 పెన్షన్ ఇవ్వడం లేదన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి కెసిఆర్ గత పది ఏళ్లలో ఇచ్చిన సంక్షేమ పథకాలు, అభివృద్ధినీ ప్రజలకు వివరించి, కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని, వారిని కోరాలని కార్యకర్తలకు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

కథన రంగంలో దిగిన రాజకీయ నేతలు

వాడ వాడన ఓట్లను ఆర్జిస్తు ప్రచారంలో మునిగిపోయిన రాజకీయ నేతలు.

ప్రచారంలో కనిపించని స్వతంత్ర అభ్యర్థులు

టైమ్స్ అఫ్ వార్త - యాదాద్రి

పాలమిటి ఎన్నికలకు మరికొన్ని రోజులే మిగిలి ఉన్న కారణంగా అధికార ప్రతిక్ష పార్టీలో తమ జోరును పెంచాయి. కాంగ్రెస్ పార్టీ నేతలు భువనగిరిలోని ప్రతి వార్డులలో పోటీపడి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శ్యామల కిరణ్ కుమార్ రెడ్డి భారీ మెజారిటీతో విజయం సాధించాలని కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్నారు, కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోరుతూ ఇచ్చిన గ్యారంటీలను వివరిస్తూ ప్రచారం చేయటంతో ఎన్నికల వేడి పూపందుకుంటుంది. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తగలపెర రవికుమార్ తన వార్డులో ప్రప్రదంగా పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించి ముమ్మరంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి పిట్టల బాల రాజ్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ పోతన ప్రమోద్ కుమార్, మాజీ

మున్సిపల్ చైర్మన్ మరో జహంగీర్, పార్టీ సీనియర్ నాయకులు కుక్కదూవు సోమయ్య, డాకూరి సురేష్, మొహమ్మద్ వాజెద్, హీరెకార్ శ్రీను, ఉమారాణి శిరీష, వరలక్ష్మి కళ్యా స్వాతి లు కాంగ్రెస్ అభ్యర్థి చామల విజయ కుమార్ రెడ్డి విజయానికి ఆకాంక్షిస్తూ గాంధీభవన్ నుండి విచ్చేసిన సేవాదళ్ వాలంటీర్లతో కలిసి డోర్ డోర్ ప్రచారం ముమ్మరంగా నిర్వహించారు.

ప్రతి పౌరుడు విధిగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి

వర్ధన్నపేట సీఐ సూర్యప్రకాష్, ఎస్సై ప్రవీణ్ కుమార్

టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా:

సార్వత్రిక ఎన్నికల్లో గ్రామీణ ప్రజలు నిర్భయంగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని వరంగల్ జిల్లా వర్ధన్నపేటలో స్థానిక పోలీసులు సీఐ సూర్యప్రకాష్, ఎస్సై ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో కేంద్ర బలగాలు కవాతు నిర్వహించాయి. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ....వర్ధన్నపేట మండలం ఇల్లంద, నల్లబెల్లి గ్రామాల్లోని వీధుల్లో ఓటు హక్కు కలిగిన ప్రతి పౌరుడు వ్యక్తిగత బాధ్యతగా తన ఓటు హక్కును వినియోగించుకునేందుకు వారిలో ధైర్యం నింపాలన్న ఉద్దేశంతో ఈ కవాతు నిర్వహించినట్లు పోలీసులు తెలిపారు. స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా తమ ఓటు హక్కును సక్రమంగా వినియోగించుకోవాలని కోరారు. ఈ ఫ్లాగ్ మార్చ్ ద్వారా ప్రజలకు మేమున్నామని భరోసా కల్పించేందుకుగాను ఈ కవాతు నిర్వహించినట్లు వర్ధన్నపేట సర్కిల్ సిఐ సూర్యప్రకాష్ తెలిపారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడే ఓటును ప్రతి ఒక్కరు ప్రశాంత వాతావరణంలో వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కవాతులో స్థానిక పోలీసులు సహా 24 మంది కేంద్ర బలగాలకు చెందిన జవాన్లు పాల్గొన్నారు.

కడియం కావ్యను అధిక మెజారిటీతో గెలిపించాలి

మండల యూత్ అధ్యక్షులు బర్ల సతీష్

టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా:



వర్ధన్నపేట శాసనసభ్యులు కే.ఆర్. నాగరాజు ఆదేశాల మేరకు వర్ధన్నపేట పట్టణకేంద్రం యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో గడప గడపకు ప్రచారంలో భాగంగా వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి కడియం కావ్య చేతి గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్ మహాశయులందరికీ గ్యారెంటీ కార్డులు, కాంగ్రెస్ పార్టీ జాతీయ మేనిఫెస్టోని అందించారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బర్ల సతీష్ పాల్గొని, మాట్లాడుతూ..... భూ కబ్జాకోరు, అవినీతిపరుడు, మోసకారి, విషపూరితపరుడు, మతతత్వ బిజెపి పార్టీ అభ్యర్థి అరూరి రమేష్ ని గత అసెంబ్లీ ఎన్నికలలో ఏ విధంగా అయితే బండకేసి కొట్టిల్లో అదేవిధంగా మరొకసారి పార్లమెంట్ ఎలక్షన్ లో కూడ బండకేసి కొట్టే విధంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని కోరారు. ముఖ్యంగా యూత్ కాంగ్రెస్ నాయకులు ప్రచారంలో కావ్య తరఫున దూసుకుపోవాలని అదేశించారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట పట్టణ అధ్యక్షులు మైస సురేష్, మండల యూత్ నాయకులు చీటూరి రాజు, రాకేష్, ప్రశాంత్, సురేష్, విశాల్, రాజు, తరుణ్, ప్రకాష్ , మదన్, విక్టర్, నవీన్, భాస్కర్, వెంకటేష్, రమేష్, మహేష్, రాజేందర్, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శనివారం, 11-05-2024

భువనగిరి కిల్లా పై గులాబీ జెండా ఎగరడం ఖాయం

గొట్టిపర్తి ఎన్నికల ప్రచారంలో మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్

టైమ్స్ ఆఫ్ వార్త - సూర్యాపేట జిల్లా ప్రతినిధి

భువనగిరి కిల్లా పై గులాబీ జెండా ఎగరడం ఖాయమని తుంగతుర్తి నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొని మాట్లాడిన మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిశోర్ కుమార్ అన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఓటుకు నోటు దొంగ రేవంత్ రెడ్డికి బుద్ధి చెప్పాలన్నారు.అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీని తరిమేయాలని పేర్కొన్నారు. కేసీఆర్ కంటే గొప్పగా మీరు ఏం చేస్తారని కాంగ్రెస్ నాయకులను విమర్శలు చేస్తున్నారు. ప్రజలు ఐదు మాసాల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలనలో విఫలమై ఇంత వ్యతిరేకత రావడం గతంలో ఏ ప్రభుత్వానికి రాలేదన్నారు. కేసీఆర్ బస్సు యాత్రతో ప్రజల్లో విశేష స్పందన రావడంతో యాత్రను చూసి కాంగ్రెస్ నాయకులకు వణుకు పుడుతుంది అని అన్నారు. పార్లమెంట్ లో ప్రశ్నించే గొంతుక ఉండాలంటే బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేష్ యాదవ్‌ను గెలిపించాలి ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడం చేతకాక ఇష్టా రీతిలో అసభ్యంగా కేసీఆర్ ను తిట్టడమే పనిగా పెట్టుకున్న రేవంత్ రెడ్డి తస్మాత్ జాగ్రత్త... రాహుల్ గాంధీ సంతకాన్ని ఫోర్జరీ చేసిన నాయకుడిని భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నిలబెట్టడం దురదృష్టకరం.... ఈ ప్రాంత రైతాంగానికి ఎస్సారెస్పీ కాల్వల ద్వారా కాళేశ్వరం జలాలు అందించి సస్యశ్యామలం చేసిన ఘనత బీఆర్ఎస్ పార్టీదే... తెలంగాణ గురించి తెలియని రేవంత్ రెడ్డికి ప్రజలపై ఏం ప్రేమ ఉంటుంది... కాంగ్రెస్ ప్రభుత్వంపై వ్యతిరేకత ప్రారంభమైంది... మార్పు మొదలైంది.. క్యామ మల్లేష్ యాదవ్ గెలుపు తథ్యం... గత పదేళ్లు బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ఏ విధమైన దాడులు జరపలేదు... ఈ ప్రాంతంలో అభివృద్ధి జరిగిందంటే కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ పార్టీతోనే సాధ్యం.. మోడీతో రాష్ట్రానికి ఒరిగిందేమీ లేదు... భువనగిరి ఖిల్లా పై గులాబీ జెండా ఎగరడం ఖాయం... ప్రజలందరూ ఆలోచించి మంచి మనస్సు ఉన్న నాయకులు, మచ్చలేని క్యామ మల్లేష్,యాదవ్ కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

ఎడపల్లిలో మట్కారాయుళ్ల అరెస్ట్..

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండల కేంద్రంలో గురువారం మట్కా ఆడుతున్న ఇద్దరిని టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్ట్ చేసి వారి వద్ద నుండి రూ.1510లు, రెండు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు టాస్క్‌ఫోర్స్ పోలీసులు తెలిపారు. గ్రామంలో మట్కా జోరుగా సాగుతుందన్న స్థానికుల పక్కాసమాచారం మేరకు టాస్క్‌ఫోర్స్ పోలీసు సిబ్బందితో దాడులు నిర్వహించగా ఇద్దరిని ఆన్‌లైన్ మట్కా చిట్టీలతో పట్టుకొన్నామన్నారు. వారి వద్ద నుండి రూ. 1510ల నగదును రెండు సెల్‌ఫోనును స్వాధీనం చేసుకొన్నామన్నారు. ఎడపల్లి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి వారిని రిమాండ్ కు తరలించనున్నామని తెలిపారు.

కోటగిరి మండలంలో బిజెపి ఎన్నికల ప్రచారం

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గం కోటగిరి మండలం సుద్దులం గ్రామంలో ఉపాధి హామీ కూలీలతో బిజెపి ఎంపీ అభ్యర్థి బీబీ పాటిల్ కు మద్దతుగా శుక్రవారం ఓబీసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శ్రీనివాస్ గార్గే ప్రచారం చేపట్టారు. ఈ ప్రచార కార్యక్రమంలో బిజెపి నాయకులు అనిల్, శివ ,భూమయ్య, శ్రీనివాస్ యాదవ్, ఆదిత్య, సాయిబాబా, రాజు, నాంపల్లి శ్యామ్, రాజాసింగ్, తో పాటు తదితర బిజెపి నాయకులు ,కార్యకర్తలు, పాల్గొన్నారు.

ఇద్దరిదీ లూటీ రాజ్

మొదటి పేజీ తరువాయి)..

విమర్శించారు. కాంగ్రెస్ గెలిస్తే దేశం ఉగ్రవాదుల చేతుల్లోకి వెళుతుందని, ప్రజలు అప్రమత్తంగా ఓట్లు వేయాలని మోడీ తెలిపారు. కాంగ్రెస్ పాలనలో ఎంతోమంది బాంబు పేలుళ్లలో అమాకులు బలైపోయారని అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ వద్దు, బిఆర్ఎస్ వద్దు, ఎంఐఎం వద్దు బిజెపి మాత్రమే కావాలని ప్రజలు కృత నిశ్చయంతో ఉన్నారని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణకు ఉజ్వల భవిష్యత్ ఇచ్చేందుకు బీజేపీ కట్టుబడి ఉందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. జూన్ 4 తర్వాత భారత విరోధులు, ఉమ్మడి పౌరస్మృతి విరోధులు, ఆర్టికల్ 370 రద్దు వ్యతిరేకులు, ఓట్ జిహాద్ వాళ్లు దేశం విడిచి పారిపోక తప్పదని ధ్వజమెత్తారు. రాష్ట్రాన్ని గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం దోచుకుందని, ఇప్పుడు కాంగ్రెస్ దోచుకుంటోందని ప్రధాని మోదీ ఆరోపించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం కాళేశ్వరం పేరిట లూటీ చేసిందని, హస్తం ప్రభుత్వం వచ్చాక అదే లూటీ చేస్తోందని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఆర్ఆర్ ట్యాక్స్‌కు తోడు మరో ఆర్ ట్యాక్స్ రజాకర్ ట్యాక్స్ కూడా వసూలు చేస్తోందని దుయ్యబట్టారు. పాత బస్తీలో రజాకార్ ట్యాక్స్ ఎలా వసూలు చేస్తారనేది అందరికి తెలిసిందేనని ఆరోపించిన మోడీ పాత బస్తీలో కనీస సౌకర్యాలు కూడా లేవని అన్నారు. చిన్న వర్షానికే నగరం నీట మునుగుతోందని చెప్పారు. ఈ సమస్యలు పరిష్కరించమంటే మాత్రం పరిష్కరించడంలేదని అన్నారు. వారసత్వ రాజకీయాలు కాంగ్రెస్ పార్టీ నుంచి వచ్చాయని విమర్శించిన ఆయన దేశానికి కావాల్సింది వారసులు కాదని బలమైన, భద్రతతో కూడిన ప్రభుత్వాన్ని నడిపే వారని పేర్కొన్నారు. సంపద కాపాడి మీ వారసులకు అదించే వారు కావాలా..? లేక సంపదను లాక్కునే వారు కావాలా..? ఆలోచించుకోవాలని మోడీ ప్రజలకు సూచించారు. ఢిల్లీ యువరాజుకు ట్యూషన్ చెప్పే నేత శ్రీరామనవమి వద్దని చెప్పారట అంటూ ఎద్దేవా చేశారు. సభా వేదికపై ఉన్న హైదరాబాద్ లోక్‌సభ నియోజకవర్గం బిజెపి ఎంపి అభ్యర్థి మాధవీలత, సికింద్రాబాద్ ఎంపి అభ్యర్థి జి కిషన్‌రెడ్డి, చేవెళ్ల ఎంపి అభ్యర్థి కొండ విశ్వేశ్వర్‌రెడ్డి, మల్కాజ్‌గిరి ఎంపి అభ్యర్థి ఈటల రాజేందర్‌లను భారీ మెజార్టీతో గెలిపించాలని మోడీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

మతతత్వ శక్తులను ఓడిద్దాం.. లౌకిక శక్తులను గెలిపిద్దాం..

టైమ్స్ఆఫ్ వార్త-ఉమ్మడి వరంగల్ జిల్లా:

తొగ్రూరు డివిజన్ కేంద్రంలో తెలంగాణ పీపుల్స్ జాయింట్ యాక్షన్ కమిటీ ముద్రించిన కరపత్రాలను ఆవిష్కరిస్తూ, టీపి జేఏసీ రాష్ట్ర కో కన్వీనర్ మైస శ్రీనివాసులు మాట్లాడుతూ.... దేశంలో జరుగుతున్న సార్వత్రిక ఎన్నికలలో నియంతృత్వ మతతత్వ శక్తులను ఓడించి రాజ్యాంగ రక్షణకు పాటుపడే లౌకిక శక్తులను గెలిపించాల్సిన చారిత్రక కర్తవ్యం నేడు అందరిమీద ఉందన్నారు. ప్రస్తుతం ఉన్న కేంద్ర ప్రభుత్వం గత పదేళ్లలో ప్రజలకు చేసిన అభివృద్ధి ఏమీ లేదని, ఇచ్చిన హామీలు నెరవేర్చకుండానే మరోసారి అధికారంలోకి రావడానికి ప్రయత్నం చేస్తుందని అన్నారు. ప్రజలకిచ్చిన రూ.15 లక్షల నగదు జమ, రెండు కోట్ల ఉద్యోగాల కల్పన రైతుల ఆదాయం రెట్టింపు చేయకుండానే..రైతులు సమ్మె చేస్తే పాశవికంగా అనిచి వేసిన సందర్భం ఉందని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలు ప్రైవేటు బడా వ్యాపారవేత్తలకే అమ్మారని, తద్వారా దేశంలో ఉన్న నిరుద్యోగులకు ఉద్యోగాలు లేకుండా పోయాయని అన్నారు. పదేళ్లలోనే రూ.105 లక్షల కోట్ల అప్పుల పాలు చేసి, అందర్నీ రుణగ్రస్తులుగా మార్చారని, ఈ ప్రభుత్వం తిరిగి కొనసాగితే ప్రజలను మతాల పేరు మీద, కులాల పేరు మీద విభజించి విద్వేషాలు నింపి అశాంతికి గురి చేస్తుందన్నారు. రాజ్యాంగ రక్షణకు పాటుపడే ప్రజల సమస్యలను తీర్చగలిగే ప్రజల వ్యక్తిగత ఆచార వ్యవహారాలలో జోక్యం కల్పించుకోని లౌకిక శక్తులనే గెలిపించాలని తెలిపినారు. ఈ కార్యక్రమంలో బాధ్యులు కే.వెంకటచారీ, ఇ.సోమిరెడ్డి, ఎండీ.యాకుబ్, వీరన్న, శ్రీహరి, బి.వెంకన్న, భరత్, నాగేశ్వర్, ఎం.ఉమ తదితరులు పాల్గొన్నారు.

కుర్నాపల్లిలో కాంగ్రెస్ నాయకులు ఇంటింటి ప్రచారం..

కాంగ్రెస్ కు విశేష స్పందన....

యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సంజయ్...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

పార్లమెంట్ ఎన్నికలలో నిజామాబాద్ పార్లమెంట్ సభ్యుడిగా తాటిపత్రి జీవన్ రెడ్డి గెలుపు ఖాయమని అని కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు.ఎడపల్లి మండలంలోని కుర్నపల్లి,గ్రామంలో కాంగ్రెస్ నాయకులు శుక్రవారం సాయంత్రం ఇంటిటి ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సంజయ్ మాట్లాడుతూ.... రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో ఇప్పటికే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200యూనిట్ల లోపు ఉచిత విద్యుత్,500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ వంటి పథకాలు అమలు చేశామని అన్నారు.పార్లమెంట్ ఎన్నికల అనంతరం మిగిలిన హామీలను తూచ తప్పకుండా అమలు చేస్తామని అన్నారు.కేంద్రంలో అధికారంలో ఉన్న భాజపా ప్రభుత్వం మరోసారి అధికారంలోకి వస్తే రిజర్వేషన్లు రద్దు చేసి బడుగు బలహీన వర్గాలకు తీరని అన్యాయం చేస్తుందని అన్నారు.అలా జరుగకూడదంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని అన్నారు.బడుగు బలహీన వర్గాలను ఆదుకునే ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు.అందుకే ప్రతి ఒక్కరూ చేతి గుర్తుకు ఓటేసి నిజామాబాద్ పార్లమెంటు అభ్యర్థిగా జీవన్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని వారు కోరారు.మా గ్రామంలో కాంగ్రెస్ కు విశేష స్పందన లభిస్తుందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు రాజ గౌడ్, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సంజయ్, సెక్రెటరీ కృష్ణ రెడ్డి, మైనారిటీ జెనరల్ సెక్రెటరీ ఎజాస్, మాజీ ఎంపిటిసి పరిగే సాయిలు,పిఏసిఎస్ వైస్ చైర్మన్ అనిల్ రెడ్డి,నరేందర్ రెడ్డి,సంతోష్ రెడ్డి, నిలపు నర్సింలు, కొండ భరత్, చిన్ననర్సయ్య ,పల్లపు రమేష్,ఎల్కి రవీందర్ రెడ్డి,గోరెమియా,చాంద్ కుమార్, పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

జానపద కళాకారుడు బుగ్గయ్యకు ప్రశంస పత్రం అందచేత

టైమ్స్ ఆఫ్ వార్త -జాజిరెడ్డిగూడెం

సామాజిక కార్యకర్తగా పనిచేస్తూ బెంగళూరు కలకత్తా,ఢిల్లీ లాంటి మహా నగరంలో తెలంగాణ సంస్కృతిని ప్రదర్శనల ద్వారా ప్రజల్లోకి చేరవేయడమే కాకుండా తెలంగాణ ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించిన జానపద కళాకారుడురింగు బుగ్గయ్య కు ప్రశంసపత్రం అందజేసి ఘనంగా సత్కరించారు.రవీంద్ర భారతిలో తెలంగాణ భాష సాంస్కృతిక శాఖసౌజన్యంతో కళా సూర్య కల్చరల్ సంస్థ సహకారంతో ప్రజలకు సేవలందించిన సామజిక సేవ, కళారంగం,వైద్య రంగం,సంగీతం, గానం,నాటకరంగ కళాకారులకు అప్స స్వచ్ఛంద సంస్థ వారు కళాసూర్య కల్చరల్ వ్యవస్థాపకుడు అనుముల ప్రభాకర్ చారి వివిధ రంగాల్లో సేవలందించిన కళాకారులకు ప్రశాంస పత్రం అందజేశారు.

వెన్నుపోటుకు కేరాఫ్ అడ్రస్ "కడియం"

- ఎన్టీఆర్, చంద్రబాబు, కేసీఆర్ లను మోసం చేసిన చరిత్ర శ్రీహరిది
- మోదీని మూడోసారి ప్రధానిగా చేయడమే లక్ష్యమన్న ఆరూరి రమేష్
- వర్ధన్నపేటలో బీజేపీ భారీ రోడ్ షో
- పెద్ద ఎత్తున తరలివచ్చిన ప్రజలు

టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా:

వెన్నుపోటుకు కేరాఫ్ అడ్రస్ కడియం శ్రీహరి అని వరంగల్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి ఆరూరి రమేష్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. లోక్ సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం వరంగల్ జిల్లా వర్ధన్నపేట పట్టణ కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో భారీ రోడ్ షో నిర్వహించారు. కొత్త బస్టాండ్ సమీపంలోని వివేకానంద విగ్రహం నుంచి పాత బస్టాండ్ వరకు సాగిన రోడ్ షోలో బీజేపీ కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. జై శ్రీరామ్, జై మోదీ నినాదాలతో ర్యాలీ హోరెత్తింది. పాత బస్టాండ్ లోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిర్వహించిన కార్నర్ మీటింగ్ కు ముఖ్య అతిథిగా హాజరైన ఆరూరి రమేష్, కాంగ్రెస్ పార్టీపై విరుచుకుపడ్డారు. కడియం శ్రీహరిని టార్గెట్ చేస్తూ మాట్లాడిన ఆరూరి, ఎన్టీఆర్, చంద్రబాబు, కేసీఆర్ లకు వెన్నుపోటు పొడిచి ఇప్పుడు కాంగ్రెస్ పార్టీలో చేరారని విమర్శించారు. తనతో పాటు తాటికొండ రాజయ్య, పసునూరి దయాకర్ లు బీఆర్ఎస్ పార్టీ నుంచి బయటకు రావడానికి కడియం శ్రీహరే కారణమని ఆరోపించారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం విఫలమైందన్నారు. రుణమాఫీ, రైతు బంధు అమలు చేయకుండా అన్నదాతలను వంచించారని, ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్రాధ్యక్షుడు కొండేటి శ్రీధర్, సీనియర్ నేతలు టి.రాజేశ్వర్ రావు, గాడిపెల్లి రాజు, పెద్దూరి రాజు, కొండేటి సత్యం, తేజానాయక్, బీజేపీ కార్యకర్తలు, నాయకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ బలంగా ఉంది

మొదటి పేజీ తరువాయి)..

ఎన్నికల కోడ్ అడ్డంకిగా మారిందన్నారు. త్వరలోనే మరో గ్యారంటీని కూడా అమలు చేస్తామన్నారు. బిజెపి హ యాంలో రాష్ట్రానికి ఏం వచ్చాయని, కాంగ్రెస్ హయాంలోనే తెలంగాణకు పెద్ద ప్రాజెక్టులు వ చ్చాయని ఆయన తెలిపారు. హైదరాబాద్‌కు మోడీ ఒక్క పెద్ద ఇన్వెస్ట్ మెంట్‌ను కూడా తీసుకురాలేకపోయారని ఖర్గే ధ్వజమెత్తారు. దేశం లో తాము ఓట్లకోసం రాజకీయం చేయబోమన్నారు. అంబానీ, అదానీలతో మోడీ దోస్తానా అందరికీ తెలుసన్నారు. వాళ్ల ఫ్లైట్‌లలో ఎవరెవరు తిరిగారో ప్రజలకు తెలుసన్నారు. పబ్లిక్ సెక్టార్‌లోని ఆస్తులను ఆదానీ, అంబానీలకు మోడీ కట్టబెట్టారని ఆయన ఆరోపించారు. దేశంలోని సగం జనాభా ఆస్తులు వాళ్ల దగ్గరే ఉన్నాయని ఆయన తెలిపారు.

నల్లధనం ప్రయోజనాలు మోడీ మిత్రులకే

ఎక్కువ విడతల్లో ఎన్నికల నిర్వహణ ఎవరికీ ఉపయోగం లేదని మల్లికార్జున ఖర్గే స్పష్టం చేశారు. ఎన్నికల కమిషన్ విధానాల మేరకు అందరూ నడుచుకోవాలని ఆయన సూచించారు. చేసిన అభివృద్ధి గురించి చెప్పుకొని బిజె పి ఓట్లు అడగదని, కాంగ్రెస్‌పై నిందలు మో పడం ద్వారానే ఓట్లు అడుగుతారని ఆయన ధ్వ జమెత్తారు. నల్లధనం వెలికి తీస్తామని ప్రధాని మోడీ ఎన్నో ప్రగల్భాలు పలికారని, నల్లధనం ప్రయోజనాలు వారి మిత్రులకే అందజేశారని ఆరోపించారు. ఎన్నికల ప్రకటన తర్వా త అదా నీ, అంబానీ గురించి మాట్లాడడం లేదన్నారు.

టెంపోల్లో డబ్బు తరలిస్తుంటే ఐటీ, కేంద్ర సంస్థలు ఏ చేస్తున్నాయి?

టెంపోల్లో డబ్బు తరలిస్తుంటే ఐటీ, కేంద్ర సంస్థ లు ఏ చేస్తున్నాయి? ఎక్కడి నుంచి డబ్బులు ఎక్కడికి వెళ్తున్నాయో మీరు చూశారా? అదానీ, అంబానీ నుంచి డబ్బులు వెళ్తుంటే వారి ఇళ్లలో సోదాలు చేయండి. అదానీ, అంబానీ ఇళ్లలో ఈడీ, ఐటీ సిబ్బందితో తనిఖీలు చేయించండి. ఇలాంటి చిల్లర మాటలు మాట్లాడటం ప్రధాని స్థాయికి తగదని ఖర్గే సూచించారు. ధనవంతుల ఆస్తులు లాక్కుని పంచుతామనడం సిగ్గుచేటన్నారు. దేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థ ఉందని గుర్తించాలని ఖర్గే సూచించారు.

30 లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తాం

బిజెపి పార్టీ దేశ అభివృద్ధిని గాలికొదిలేసి విపక్షంపై ఆరోపణలే లక్ష్యంగా పెట్టుకుందని ఖర్గే ఫైర్ అయ్యారు. తెలంగాణకు పెద్ద ప్రాజెక్టులు ఏం తీసుకువచ్చారో చెప్పాలని ఆయన డిమాం డ్ చేశారు. కాంగ్రెస్ హయాం నాటి ప్రాజెక్టులు ఏం ఇచ్చారో చెప్పాలని ఆయన ప్రశ్నించారు. తాము అధికారంలోకి రాగానే ఖాళీగా ఉన్న 30 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని ఖర్గే హామీ ఇచ్చారు. పేద మహిళలకు ఏటా రూ. లక్ష ఆర్థిక సాయం అందజేస్తామని, ప్రభుత్వ ఉద్యోగాల్లో మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని ఆయన తెలిపారు.

మోడీకి 'ఎం' అనే అక్షరం అంటే భయం

కర్ణాటకలో, తెలంగాణలో తామిచ్చిన హామీలు నెరవేర్చామని ఖర్గే తెలిపారు. మోడీకి 'ఎం' అనే అక్షరం అంటే భయం అని అందువల్లే 'ఎం' అ క్షరంతో మొదలయ్యే మటన్, మొగల్, మంగళ సూత్రంతో తప్పుడు ప్రచారం చేస్తున్నారని దు య్యబట్టారు. దేశంలో మహిళల మంగళసూత్రాలు లాక్కునే ప్రధాని ఇంకా పుట్టలేదన్నా రు. పదేళ్లకు ఓసారి లెక్కించాల్సిన దేశ జనాభాను మోడీ గణించలేదని, జనాభా లెక్కలు తీయడం ద్వారా ప్రభుత్వాలు పేదలకు మెరుగైన కార్యక్రమాలు అమలు చేయవచ్చన్నారు. తా ము అధికారంలోకి రాగానే కులగణన చేపట్టి ఎస్సీ,ఎస్టీ, బిసిల రిజర్వేషన్లు పెంచుతామన్నారు.

PRINTED, PUBLISHED & OWNED BY G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948789066

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శనివారం, 11-05-2024

మతోన్మాద ఫాసిస్టు బిజెపి, దాని మిత్ర పక్షాలను ఓడించండి

ప్రజాస్వామిక, లౌకిక, ప్రజాతంత్ర హక్కుల కోసం నిలబడదాం

సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాయల చంద్రశేఖర్

టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా:

దేశంలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మతోన్మాద ఫాసిస్టు బిజెపి, దాని మిత్ర పక్షాలను ఓడించి, ప్రజాస్వామిక, లౌకిక, ప్రజాతంత్ర హక్కుల కోసం పోరాడుదామని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) రాష్ట్ర కార్యదర్శి, వర్గ సభ్యులు రాయల చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. శుక్రవారం హనుమకొండలోని న్యూ శాయంపేటలోని నందనార్ మాల కళ్యాణ పరిచయం వేదిక హాల్ లో సిపిఐ (ఎం.ఎల్) మాస్ లైన్ (ప్రజా పంథా) ఉమ్మడి వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఎన్నికల జనరల్ బాడీ సమావేశం జిల్లా కార్యదర్శి చిర్ర సూరి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యవక్తగా హాజరైన సిపిఐ ఎం.ఎల్ మాస్ లైన్ (ప్రజా పంథా)రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు రాయల చంద్రశేఖర్ మాట్లాడుతూ.... దేశంలో నరేంద్ర మోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం పదేళ్లుగా దేశ ప్రజలను నిలువు దోపిడీ చేసిందన్నారు. వివిధ ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్లకు కారు చౌకగా అమ్మేసిందన్నారు. వివిధ రాష్ట్రాలు, దేశ ప్రజలు డిమాండ్ చేస్తున్నా, కులగణన చేపట్టలేదన్నారు. 2014లో రూ.65/- పెట్రోల్, రూ.52/- డీజిల్, రూ.410/- గా వున్న గ్యాస్ ధరలను తగ్గిస్తానని అధికారంలోకొచ్చి, ధరలు తగ్గించకపోగా, పెట్రోలు రూ.110/- డీజిల్ రూ.100/-, గ్యాస్ రూ.1100/- చేశాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిత్యావసర వస్తువులు ధరలన్నీ రెట్టింపు చేశాడన్నారు. నల్లధనం వెనక్కి తీసుకొస్తానని, అవినీతిని రూపుమాపుతామని, సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు తెస్తామని హామీలిచ్చిన నరేంద్రమోడీ, ఒక్క హామీ నెరవేర్చలేదన్నారు. దేశానికి అంతర్జాతీయ స్థాయిలో పథకాలు తీసుకొచ్చిన రెజ్లర్లపై వేధింపులు, అత్యాచారయత్నాలకు పాల్పడిన వారికి, బాల్కినో భాను కేసులో శిక్ష అనుభవించిన రేపిస్టులకు, హంతకులకు అండగా నిలబడటం చాలా దుర్మార్గమని, వాటి గురించి మాట్లాడకుండా దేవుడు, మతం పేరుతో ప్రజల్ని రెచ్చగొట్టడం సిగ్గుచేటన్నారు. బీజేపీ చట్టబద్ధంగా అవినీతిని ప్రోత్సహిస్తూ, ఎలక్ట్రోరల్ బాండ్ల పేరుతో వేలకోట్ల ముడుపులను సమకూర్చుకున్నదని ఆరోపించారు. బీజేపీ, ఆరెస్సెస్ శక్తులు మళ్లీ మూడవసారి ఎన్నికల్లో గెలిస్తే దేశంలో ఇక కనీస ప్రజాస్వామ్యం, హక్కులు లేకుండా పోతాయన్నారు. మతాల ఎజెండా చుట్టే పరిపాలనసాగి, ప్రజల అవసరాలు కనుమరుగు అవుతాయని ఆవేదన వ్యక్తం చేశారు. 10 సంవత్సరాల పాలనలో నరేంద్రమోడీ దేశ అభివృద్ధికి చేసింది శూన్యమని, బిజెపి పార్టీ తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి దేవుడు, మతాన్ని అడ్డుపెట్టుకుంటున్నదని, మరో మారు దేశ ప్రజలు బిజెపి మోసపూరిత మాటలకు, వాగ్దానాలకు మోసపోకుండా తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. సిపిఐ (ఎం.ఎల్) మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కామ్రేడ్ చంద్రన్న, గడ్డం సదానందంలు మాట్లాడుతూ.... ఇప్పటికే నరేంద్రమోడీ దేశభక్తి, మతభక్తి ముసుగులో ప్రభుత్వ రంగ సంస్థలను చాయ్ అమ్మినంత ఈజీగా అమ్మేశాడని, ఇతర దేశాల సామ్రాజ్యవాద పెట్టుబడిదారీ కంపెనీలు ఎలక్ట్రోల్ బాండ్ల రూపంలో డబ్బులు ఇస్తే చివరికి దేశాన్ని సైతం అమ్మడానికి మోడీ వెనకాడడని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలన్నీ ప్రైవేటు పరం అవుతుంటే దళిత, గిరిజన, బడుగు, బలహీన ముస్లిం పేదవర్గాలకు రిజర్వేషన్లు, ఉద్యోగాలు ఏ రంగంలో కల్పిస్తారని ప్రశ్నించారు. కాశ్మీర్లో ఉన్న విలువైన భూములను కార్పొరేట్ పెట్టుబడిదారులకు కట్టబెట్టేందుకే ఆర్టికల్ 370ని రద్దు చేశాడు. తప్ప దేశం పట్ల ప్రేమతో కాదనే విషయాన్ని విద్యార్థి, యువత, దేశ ప్రజలు గ్రహించాలని కోరారు. దేశ లౌకిక వ్యవస్థకు, ప్రజల ప్రజాస్వామిక హక్కులకు, భిన్నత్వంలో ఏకత్వానికి మోడీ ప్రభుత్వం ప్రమాదకరంగా మారిందని తెలిపారు. పాకిస్తాన్ వద్ద ఎలక్ట్రోల్ బాండ్ల రూపంలో డబ్బు తీసుకొని దేశాన్ని అమ్మిన కూడా దేశ ప్రజలంతా జైశ్రీరామ్ అనాలే తప్ప ప్రశ్నించకూడదనే విధానాన్ని దేశంలో సృష్టిస్తున్నారని, ఒకవేళ ప్రశ్నించిన వాళ్లను కమ్యూనిస్టులుగా, అర్బన్ నక్సల్స్ గా చిత్రీకరిస్తూ నిర్బంధాన్ని ప్రయోగిస్తూ, భౌతిక దాడులకు తెగబడుతున్నారని తీవ్రంగా ఆక్షేపించారు. కార్మిక, కర్షక, ప్రజావ్యతిరేక బీజేపీ ఆరెస్సెస్, ఎన్డీఏ శక్తులను ఓడించాలని, ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించి, దేశాన్ని మోడీ ఫాసిజం నుండి రక్షించుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ వరంగల్ డివిజన్ కార్యదర్శి బొట్ల రాకేష్, జిల్లా నాయకులు అర్వం అశోక్, అడ్డూరి రాజు, మైదం పాణి, నర్సన్న, పి.డి.ఎస్.యు. రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.నరసింహా రావులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎం.ఎల్) మాస్ లైన్ డివిజన్ నాయకులు కత్తుల కొమురయ్య, ధార లింగన్న, మలబోతుల మల్లన్న, భద్రాచారి, కె.రవి, బాలరాజు, స్వామి, ఉష్మా రమేష్, సింగం కిషన్ తదితరులు పాల్గొన్నారు.

అనుచిత వ్యాఖ్యలు చేస్తే ప్రజలే బుద్ధి చెప్తారు

డిసిసి ఉపాధ్యక్షులు ధరూరి యోగానంద చార్యులు

టైమ్స్ ఆఫ్ వార్త -జాజిరెడ్డిగూడెం

మాజీమంత్రి వర్యులు రాంరెడ్డి దామోదర్ రెడ్డిని విమర్శించే స్థాయి జగదీష్ రెడ్డికి లేదని, స్థాయిని మరిచి విమర్శించవద్దని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ధరూరి యోగానంద చార్యులు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ... పార్టీ కోసం తన ఆస్తిని పంచిన నాయకుడు రాంరెడ్డి దామోదర్ అని,సొంత ఇల్లు లేని జగదీష్ రెడ్డి వేల కోట్లు ఎలా సంపాదించాడని ధ్వజమెత్తారు.బిఆర్ఎస్ నాయకులు పదేళ్ల కాలంలో ప్రజాధనాన్ని దోచుకుతిన్నారని అన్నారు.స్థాయిని మరిచి మాట్లాడితే గ్రామాల్లో బిఆర్ఎస్ నాయకులను తిరగనివ్వమన్నారు.తుంగతుర్తి నియోజకవర్గం ఎస్సారెస్పీ ద్వారా నీరు తెచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని గుర్తు చేశారు.కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పార్లమెంట్ ఎన్నికల్లో చామల కిరణ్ కుమార్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు.ఈ కార్యక్రమంలో తుంగతుర్తి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వేల్పుల రమేష్,మండల యూత్ కాంగ్రెస్ అధ్యకులు శిగ నసీర్ గౌడ్,మేకల రాంబాబు, సంపత్,రాజు,కోటి పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

మూడు హామీలు నెరవేర్చాం...

మిగతావి కూడా నెరవేరుస్తాం ...

ఉగ్గంపల్లిలో బలరాం నాయక్ కు మెజారిటీ ఇవ్వండి...

ఆగస్టు 15 లోపు రైతు రుణమాఫీ చేస్తాం...

3 నెలల్లోనే 3 గ్యారెంటీలను అమలు చేశాం.

బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు - గునిగంటి కమలాకర్

చిన్నగూడూరు జడ్పిటిసి మూల సునీత మురళీధర్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి

శుక్రవారం చిన్న గూడూరు మండలం లోని ఉగ్గంపల్లి గ్రామం లో ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రునాయక్ గారి ఆదేశాల మేరకు మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ గారిని కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గండ్ల భద్రయ్య ముదిరాజ్ ఆధ్వర్యంలో ఉపాధి కూలీల దగ్గర ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డోర్నకల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గునిగంటి కమలాకర్, జడ్పిటిసి మూల సునీత మురళీధర్ రెడ్డి గారు కాసేపు ఉపాధి హామీ పనిలో పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ అధికారంలోకి వచ్చి మూడు నెలల్లోనే మూడు గ్యారెంటీలను అమలు చేశామని మిగతా మూడు గ్యారెంటీలను కూడా త్వరలో అమలు చేస్తామని అన్నారు. ఈసారి ఉగ్గంపల్లిలో బలరాం నాయక్ గారికి మెజారిటీ వస్తే మీ స్థానిక సంస్థలను పరిష్కరించే దిశగా పనిచేస్తామని అన్నారు ఆగస్టు నెల లోపే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు దేవుళ్ళ సాక్షిగా చెబుతున్నాడు రైతులకు రెండు లక్షల రుణమాఫీ అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ మండల ప్రధాన కార్యదర్శి దాసరి రాజు ముదిరాజ్, ఇందిరమ్మ కమిటీ ఉపాధ్యక్షులు యాకన్న, గ్రామ ఉపాధ్యక్షులు మేఘ్య నాయక్, సేవలాల్ కమిటీ అధ్యక్షులు జగన్, మహిళా నాయకులు రామ, మాజీ సర్పంచ్ మంజుల రాములు, శ్రీపాల్, బాలు, రముత్తి, యూత్ ఉపాధ్యక్షులు జక్కుల మురళి, లెనిన్, వెంకన్న, అశోక్, బాసు తదితరులు పాల్గొన్నారు

కారు షెడ్‌కి పోలే.. తూకానికి పోయింది

(మొదటి పేజీ తరువాయి)..

అందుకే కేసీఆర్ రాష్ట్రవ్యాప్తంగా బస్సు యాత్ర చేశారని విమర్శించారు. షాద్‌నగర్ నియోజక వర్గ అభివృద్ధికి తాను అండగా ఉంటానని, రోడ్లు, కాలేజీలు, లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టును పూర్తి చేసే బాధ్యత తీసుకుంటానని, షాద్‌నగర్ వరకు మెట్రోను విస్తరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి, జెడ్పీటీసీలు వెంకట్ రాంరెడ్డి, తాండ్ర విశాల శ్రవణ్‌రెడ్డి, ఎంపీపీ ప్రియాంక, నాయకులు కాశినాథ్‌రెడ్డి, చెంది తిరుపతిరెడ్డి, మామిడి శ్యామ్ సుందర్‌రెడ్డి, విశ్వం, బాబర్ ఖాన్, రఘు, జమృత్‌ఖాన్, కొంకళ్ల చెన్నయ్య, శ్రీకాంత్‌రెడ్డి, బాల్‌రాజ్‌గౌడ్, పురుషోత్తంరెడ్డి, జితేందర్‌రెడ్డి, ఖదీర్, అందే మోహన్, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు రాజు, ఈశ్వర్ నాయక్, శ్రీనునాయక్ పాల్గొన్నారు.

కవితకు మళ్లీ నిరాశే..!

(మొదటి పేజీ తరువాయి)..

చెప్పలేదని ఇడి అధికారులు వెల్లడించారు. కవిత అరెస్టై రెండు నెలలు కావస్తోంది. ఇప్పటికైనా ఆమె బెయిల్‌పై బయటికి వస్తుందని ఆశగా ఎదురుచూసిన బిఆర్ఎస్ శ్రేణులకు నిరాశ తప్పలేదు. కవితకు బెయిల్ వస్తుందా? లేదా? అనేది 24న తేలనుంది

ప్రజాస్వామ్యాన్ని పాతరేసే బీజేపీ పార్టీని ఓడించండి

సిపిఐ(ఎం) రాష్ట్రకార్యదర్శి వర్గ సభ్యులు,మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి

కమ్యూనిస్టులతోటే అభివృద్ధి సాధ్యం..

టైమ్స్ ఆఫ్ వార్త - జాజిరెడ్డిగూడెం

రాజ్యాంగాన్ని మార్చే దిశగా, ప్రజాస్వామ్యాన్ని పాతరేసేలా పాలన చేస్తున్న బిజెపిని ఓడించి కమ్యూనిస్టులను గెలిపించాలని సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు,మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు.భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే ప్రజల మధ్య ఉంటూ ప్రశ్నించే ప్రజాగొంతుక భువనగిరి పార్లమెంటు సిపిఐ(ఎం) అభ్యర్థి ఎండి జహంగీర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. శుక్రవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా జాజిరెడ్డి గూడెం మండల కేంద్రంలో,అర్వపల్లి గ్రామాలో జరిగిన ఎన్నికల ప్రచార సభలకు ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ...ఎండి జహంగీర్ గత 35 సంవత్సరాలుగా కమ్యూనిస్టు పార్టీలో పని చేస్తూ ప్రజాక్షేత్రంలో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతూ త్రాగునీరు,సాగునీరు,మూసి నదిని ప్రక్షాళన చేయాలని అనేక ఉద్యమాలు పాదయాత్రలు నిర్వహించిన ప్రజానాయకుడు జహంగీర్ అన్నారు.నీతి నిజాయితీతో కూడిన రాజకీయాలు చేస్తూ ప్రజా పోరాటాలే తన దినచర్యగా నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటున్న వ్యక్తి జహంగీర్ అని భువనగిరి గడ్డ కమ్యూనిస్టుల అడ్డా అని కమ్యూనిస్టులు నడయాడిన ఈ గడ్డలో వారి వారసత్వాన్ని పునికి పుచ్చుకొని ప్రజా నాయకునిగా ప్రజల మన్ననలు పొందిన గొప్ప వ్యక్తి జహంగీర్ అన్నారు.సిపిఎం పార్టీ పోరాటాల ఫలితంగా పేదలకు భూములు ఇండ్ల స్థలాలు సాధించి పెట్టారన్నారు.మోడీ ప్రభుత్వం దేశంలోని ప్రజా సంపదని,ప్రభుత్వ సంస్థలని అంబానీ ఆదానీలకు అమ్ముతున్నారన్నారు. సిపిఎం గెలుపుతో భువనగిరి పార్లమెంటు నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందన్నారు. భువనగిరి పార్లమెంటు సరిహద్దులు తెలవని వ్యక్తులు ఎంపీ అభ్యర్థులుగా పోటీ చేస్తున్నారని విమర్శించారు.కమ్యూనిస్టులకు ఒకసారి అవకాశం ఇవ్వాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. సిపిఐ(ఎం) మండల కార్యదర్శి వజ్జె శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ సభలలో సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి,సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి,సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, కొలిశెట్టి యాదగిరిరావు, మట్టి పల్లి సైదులు,కోట గోపి,చెరుకు ఏకలక్ష్మి,డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్,ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి నాగరాజు,గిరిజన సంఘం రాష్ట్ర కార్యదర్శి ధర్మా నాయక్,సిఐటియు రాష్ట్ర నాయకులు మధు,యాటల సోమన్న,ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షులు ఆనంద్, డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి అనగంటి వెంకటేష్, కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పులుసు సత్యం, కందాల శంకర్ రెడ్డి,బుర్ర శ్రీనివాస్,జె నరసింహారావు, వీరబోయిన రవి,కొప్పుల రజిత, దండ వెంకటరెడ్డి,వేల్పుల వెంకన్న, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ములకలపల్లి రాములు, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఎం రాంబాబు,ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వినోద్ నాయక్, మండల కమిటీ సభ్యులు శివ వెంకన్న,ఎల్లంల అవిలయ్య, నిమ్మనగోటి అబ్బులు,కొప్పోజు సరోజ,జామనగుంట్ల కృష్ణయ్య,కొమ్ము విజయ్ కుమార్, వీరయ్య,శిగ రవి కుమార్, శ్రీనివాస్, శ్రీకాంత్, పగిడిమర్రి శేఖర్, వజ్జె వినయ్, సైదయ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ బకాయిలు ఇవ్వదు.. పనీ కల్పించదు

(మొదటి పేజీ తరువాయి)..

ఉన్నాయని, ఏ పార్టీ ఏం చేసిందో తమందరికీ బాగా తెలుసునని అన్నారు. దేశం, ధర్మం అంటూ మాట్లాడే ప్రధాని మోడీ, హిందూ హిందూ అని మాట్లాడే బండి సంజరు మొన్న వేములవాడకు వచ్చి రూపాయి కూడా రాజన్నకు ఇవ్వలేదని విమర్శించారు. కనీసం వేములవాడ దేవస్థానాన్ని బాగు చేస్తామని కూడా చెప్పలేదన్నారు. 'బండి సంజరు రూపాయి అడగలేదు.. మోడీ ఇవ్వలేదు' అని ఎద్దేవా చేశారు. బీజేపీ ఎజెండాలో కార్మికులు, పేదలు, ఆటోరిక్షావాళ్లు.. ఇలా ఎవరూ ఉండరని, ఉండేదల్లా అంబానీ, అదానీ లాంటి పెద్దపెద్ద గద్దలే అని విమర్శించారు. అలాంటి లక్షల కోట్ల శ్రీమంతులకు కార్పొరేట్ ట్యాక్స్‌లు రద్దు చేస్తరు కానీ పేదల కోసం ఏమీ చేయరని అన్నారు. విదేశాల్లో నల్లధనం తీసుకొచ్చి ప్రతి పేదోడి ఖాతాలో రూ.15లక్షలు జమ చేస్తామని చెప్పి మోసం చేసిన మోడీని మళ్లీ ఎలా నమ్మేదని ప్రశ్నించారు.

చేనేతలను ఉపాధికి దూరం చేసిన కాంగ్రెస్

తాము అధికారంలో ఉన్నన్ని రోజులు బతుకమ్మ చీరలు, స్కూల్‌డ్రెస్సులు, క్రిస్మస్, రంజాన్ కానుకలను సిరిసిల్ల చేనేతలకు ఆర్డర్లు ఇచ్చి ప్రతి కార్మికునికీ నెలకు రూ.10వేల నుంచి రూ.15వేల ఉపాధి కల్పించామని కేసీఆర్ చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్డర్లు కాదుకదా.. పాత బకాయిలూ చెల్లించకుండా చేనేతలకు ఉపాధిని దూరం చేసిందని వివరించారు. ఇదే విషయమై ప్రభుత్వాన్ని నిలదీస్తే 'నిరోధ్‌లు, పాపడలు' అమ్ముకోండని కాంగ్రెస్ నేతలు అంటే కోపం వచ్చి తాను ఒక మాట అన్నానని తనపై 48 గంటల నిషేధం పెట్టారని గుర్తు చేశారు. సిరిసిల్లకు ఒక టెక్స్‌టైల్ పార్కు కావాలంటే ప్రధాని మోడీ ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. బీజేపీ ఎంపీగా ఉన్న సంజరు ఇక్కడి ప్రజలకు ఏం చేయాలో సోయి లేదని విమర్శించారు. బండి సంజరుకి, వినోద్‌కుమార్‌కి ఏమైనా పోలిక ఉందా.. బండి సంజరు మాట్లాడేది ఏ భాషో కూడా అర్థం కాదని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్, బీజేపీకి ఓటు ద్వారా బుద్ధి చెప్పి.. కమ్యూనిస్టు ఉద్యమ నేత, పార్లమెంట్‌లో గళం విప్పే వినోద్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించి తెలంగాణ పౌరుషాన్ని చూపాలని పిలుపునిచ్చారు. గోదావరి జలాలను కాపాడుకోవాలన్నా.. మన నేత కార్మికుల బతుకులు బాగుపడాలన్నా పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను గెలిపించాలని కోరారు. ఈ రోడ్‌షోలో స్థానిక ఎమ్మెల్యే కేటీఆర్, మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య సహా పార్టీ శ్రేణులు, ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

PRINTED, PUBLISHED & OWNED BY G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948789066